నవశక్తి

Vol. 1, no. 2

(Dec. 22, 1937)

రాజమండ్రి, 1937

Navaśakti

Vol. 1, no. 2

(Dec. 22, 1937)

Rājamandri, 1937

Record no.: 682

NAVASAKTI Illustrated Weekly అణా

నవశక్తి

కార్మిక కర్షకులారా! ఏకముగండు!!

సాలు చందా 3_0_0 ప్రచురణ: ప్రతిబుధవారం సంపాదకుడు: మద్దూరి అన్నపూర్ణయ్య

సంపుటం ౧ } రాజమండ్రి 22—12—37 { సంచిక ౨ 2



డాక్టర్ సుబ్రహ్మణ్యం.

★★సామ్రాజ్య వాదానికి ఆహుతియైన స్వాతంత్ర్య యోధుడు★★

పిచ్చి పుల్లాయి!

(అనుకరణం)

★'సహారేందు'★

నా పేరు ఎవరూ తెలియదు. ఎప్పుడైనా అప్పు ఎవరో తెలియదు! అంతా పిచ్చిపుల్లాయి అంటారు. నేను పిచ్చివాణ్ణి గాబోలు. నేను పుల్లాయినే గాబోలు. పొట్టిగాను. నల్లగాను. చట్టిముక్కూ మచ్చల ముఖంతో నన్నీలోకంలో ఎవరు విడిచి పెట్టారో తెలియదు.

నా చిన్నతనం—జ్ఞాపకం ఉన్నంత వరకు ఒక రోజూ ఆకలి, చలి, ఎంత బాధయి లేకుండా గడవ లేదు. ఒక రోజున ఎవరో ముసలాయన "నీవీ వయస్సులో యేమిపాపం చేసిన వాడివి." అన్నాడు. పాపము ఎలా వస్తుంది? [illegible] గోడల మధ్య [illegible] అన్నాడు. [illegible] ఉన్నా యన్నాడు. [illegible] పెద్ద మనుష్యులు. గొప్ప [illegible] చెప్పలా [illegible]. ఎవరూ [illegible] ఆస్పత్రిలో ప్రవేశించాను. "వెధవా! నీకు [illegible] గెట్ఔట్" అన్నాడు. [illegible] బయటకు వచ్చాను. ప్రతివాడూ "పిచ్చి పుల్లాయి. వెధవ. గెట్ఔట్" అన్నాడు. నాకు భయం వేసింది. అవమానంగానూ ఉన్నది. పిల్లలంతా నన్ను జూచి నవ్వేవాళ్ళే. నాకు సందేహం కల్గింది. నేను మానవుణ్ణేనా? రోజు రోజుకూ సందేహం ప్రబలింది. నా చెవుల్లో ఎప్పుడూ [illegible] "నీవు మానవజాతికి చెందినవా?" [illegible]

నా ప్రశ్నకు సమాధానం చెప్పే వాళ్ళు లేరు. [illegible] చెప్పే దిక్కులేదు. దేవుడు నా ప్రక్కనే ఉన్నాడు. ఆయన మందిరమే నా ఇల్లు. నా పడక [illegible] అక్కడే. ఆయన తీర్చాలి నా సందేహం! నేను పడుకో బోయేటప్పుడు దేవుడి ముందు సాగిలపడేవాణ్ణి. "భగవంతుడా, నా ప్రశ్నకు సమాధానం చెప్పవా? నేను మనుష్య జాతికి చెందుతానా?" అని అడిగే వాణ్ణి. కాని ఆ దేవుడు కదలడు. మెదలడు. ముద్దు పడ్డ ఆ నోరు తెరవడు. ఒకే చూపు చూస్తున్న ఆ మిడిగుడ్లతో నన్ను వెక్కిరిస్తుంటాడు. దేవుడికీ దయలేదు. నా ప్రశ్నను ఏదో గుళ్లో ప్రతిధ్వనిస్తుంది. కాని ఆ ధ్వని కూడా నన్ను ఎగతాళి చేస్తుంది.

* * * *

వాళ్ళకు చక్కని గుడ్డలున్నాయి. మంచి తిండి ఉంది. వాళ్ళల్లో, ప్రేమ, అనురాగం, సానుభూతి .. ఇంకా ఏమేమో ఉన్నాయి. నాకు గుడ్డా కూడూ లేదు. నన్ను ప్రేమించే వాళ్ళు లేరు. నేను ప్రేమించ దానికీ ఎవరూ లేరు. వాళ్ళందరిలో నేనెలా చేరతాను. వాళ్లు మనుష్యులు. నేను మనుష్యుణ్ణి—కాదు. మరేమిటి? జంతువునా? వస్తువునా? కాదే. అయినా గుర్రాల్ని, కుక్కల్ని, వస్తువుల్ని కొంటు న్నారు. నన్నెందుకు కొనరు? నేను మార్కెట్లన్నీ తిరిగాను. నన్ను కొన మన్నాను. ప్రార్థించాను. వాళ్ళ కాళ్ళు పట్టుకొని ఏడ్చాను. అందరూ నవ్వారు. విసుక్కొన్నారు. ఒక కుర్రాడు నా మెడలో ఏదో అట్ట కట్టాడు. 'ఈఅట్ట మీద "అమ్మకానికి" అని వ్రాశాను. దబ్బున కొంటారు' అని చెప్పాడు. సరే నని ఆ అట్ట చూపిస్తూ రోజల్లా తిరిగాను. ఎవరూ కొనలేదు. కడుపు మాడుతుంది. గొప్ప వాళ్లు—మహారాజులు—చక్రవాతలు గోడలమీదగుండా విస్తరాకులు పారేస్తున్నారు. కూర ముక్కలు, నంజు కొన్న పచ్చడిబద్దలు, ఎంగిలిమెతుకులు, నా కాలే పొట్టకు—అవే గతి. నిండీనిండని డొక్కతో ఆపాడు బడ్డ గుడికిపోయాను. ఆ దేవుడికి చీకూచింతా లేదు, అలాగే ఉన్నాడు. నా కంటే అంగడిలో వస్తువులే నయం. వాటికి విలువఉంది. వాటి వల్ల ఉపయోగం ఉంది. నేను ఎవరికీ పనికిరాను. ఎందుకూ పనికి రాను.

నాకు ఏడ్పు వచ్చేది. ఏడ్చే వాడిని. నాఏడ్పుకు దేవుడన్నా కదొచ్చుడు. కొంటెగా అలాగే చూస్తూ ఉంటాడు. [illegible] గుళ్లోనే కాదు—ఆ పెద్ద భవనాల దగ్గిర, ఆ షాపువాళ్ల ముందర, దొరల పాదాలకాడ ఏడ్చాను. దీనంగా అడిగాను. కాని "ఏడ్పుగొట్టు వెధవా, పిచ్చి ముండాకొడుకా" అనేవారు ఒక్కడూ నా వంక చూడ లేదు. చూసినా పెడమొగం పెట్టే వాడు. చివరికి, పోలీసు 'బెగ్గర్—న్యూసెన్సు—దొంగ' అంటూ కర్రతో బాద దాదాడు. కాళ్లు చేతులు ఈడ్చుకుంటూ గుడిలోకి పోయాను. నా స్నేహితుడు—బంధువు—దైవం ముందర సాగిల బడ్డాను.

"దైవమా! నీకన్నా దయలేదా? నన్నెందుకో ఈ ప్రపంచంలో ఎవరో వదిలారు. కాని నన్నెవరూ మనిషి క్రింద కట్టడం లేదు. నీవైనా, నీ కొడుకుగా భావించుకో రాదా? నీవన్నా నామీద కాస్త ప్రేమ చూపించరాదా" అంటూ వెక్కి-వెక్కి ఏడ్చాను. దేవుడు నోరు విప్ప లేదు. నన్ను తన్నలేదు—తిట్ట లేదు. నాపై ఉమ్మి వేయలేదు వాళ్ళలాగ. నన్ను తిరస్కరించ లేదు. అమ్మయ్యా! ఇప్పటికి ఒక్క తండ్రి. కాని, నా తండ్రికి కూడా మంచి ఇల్లు లేదు. గుడి అంతా పడిపోయింది. ఒక్క చెయ్యి విరిగిపోయింది. నా తండ్రి....నా దైవం....

* * * *

ప్రతిరోజూ నా ఆకలి దీర్చు కుంటానికి, అడు క్కుంటానికి బయలుదేరేవాణ్ని. కడుపులో ఇంత పడటం ఆలస్యం వెంటనే గుళ్లోకి పరుగెత్తేవాణ్ణి. చివరికి నా అనేవాడు ఒక దేవు డున్నాడు. నన్ను జూచి అసహ్యించు కోనివాడు. నన్ను ద్వేషించని వాడు ప్రపంచంలో ఆ ఒక్కడే. అయినా నాకింకా అనుమానం వదల లేదు.

నేను మనిషిని కాకపోతే, నాకు ఈ కోర్కె లెందుకు పుడతాయి. మంచి గుడ్డలు, మంచి తిండి, మంచి ఇల్లు, మంచి పక్క కావాలని రోజూ కలలు ఎందుకు కంటాను? నాలోనూ మానవత్వంఉందేమో? ఆ షాపుల ప్రక్కన నడిచే స్త్రీలు—ఎంత చక్కగా నవ్వుతారు? వాళ్ళ పళ్లెంత తెల్లగా ఉంటాయి? వాళ్ళ ముఖం అంత నవనవ లాడుతుందేం? వాళ్ళ కళ్లు అలా చుక్కల్లా మెరుస్తుంటాయేం? నేను వాళ్ళల్లో ఆ మనుష్యజాతిలో — అంత చక్కని వాళ్లలో ఎలా చేరతాను? నేను మనుష్యుల్లో చేరను.... వాళ్ళు ఎంత చిత్తరిపోయి చూస్తుంటే 'కుక్కా! వెధవా, పిచ్చిపుల్లాయి' అంటూ పిలుస్తారు. ఒకవేళ కుక్కలతో చేరుస్తారేమో నన్ను. వాళ్లు—ఆడవాళ్లు మగవాళ్లు, చేతులూ చేతులూ కల్పుకొని తిరుగుతారు. ఒకరి ఒడిలో ఒకరు బీచిలో కూర్చుంటారు. ఒక రితో ఒకరు ఆడుకుంటారు. పాడు కొంటారు. కాని నాతోఆడుకొంటానికి—నా జాతి కుక్క అయినా లేదు. నాకు నాన్నతుకుపైన కోపం వచ్చింది. రోషమూ పుట్టింది. అసహ్యమూ కల్గింది. నాతండ్రి —నాదైవం మీద పడ్డాను. తలగొట్టుకొన్నాను. కన్నీ ళ్ళేగాదు. రక్తం కూడా కార్చాను. "నన్ను కూడా ఒక చిన్న—తెల్ల—బొచ్చు కుక్కగా ఎందుకు పుట్టిం చవు. ఆకుక్కల్ని, అందమైన—శుభ్రమైన స్త్రీలు, దొరసానులు కూడా సాకుతారు. ప్రేమగా చూస్తారు. తమ పళ్ళని వేళ్ళతో నిమురుతారు. తమ హృద యాలకి హత్తుకుంటారు. ముద్దులు కూడా కురిపి స్తారు. నన్ను కూడా ఆజాతిలో అన్నా ఎందుకు పుట్టించవు" అని ఏడ్చాను. కాని దేవుడు మాటా డడు. ఎట్టి మొద్దు! బండ!! రాతిబండ!!!

* * * *

నల్లగా, చట్టిముక్కూ, మచ్చల ముఖం ఉన్ననా బోటివాళ్ళు గాకుండా కొంత మంది అందంగా ఉన్నారు. ఎర్రగా ఉన్నారు. వాళ్లు ధైర్యంగా నడు స్తారు. బీచుల్లోసంతోషంగా చప్పట్లు కొడతారు. ఈలలు వేస్తారు పాటలు పాడుతారు. నవ్వుతుం టారు. వాళ్ళు గాకుండా నాబోటి రకం కూడా కొంత వుంది. వీళ్లెప్పుడూ ఆ దొరలకి, పెద్దమను ష్యులకి సేవ చేస్తారు. దొరలు వీళ్లమీదఎక్కి సవారు చేస్తారు. నాల్గు డబ్బులు విసరి పారేస్తారు. వాళ్ల బట్టలు శుభ్రం చేయించు కొంటారు. నాల్గు మెతుకు లు ముఖాన విదజల్లుతారు. వాళ్ల జుట్టు, బట్ట, అంతా మాబోటి వాళ్లు బాగు చేస్తారు? వాళ్ల కాళ్ల బట్టుకొని బూటులు తుడిస్తే ఒక్క కానీడబ్బు గిరాటు వేస్తారు. వాళ్ల పిల్లల్ని- కుక్కల్ని మోస్తారు? కాని వాళ్ల అం దం లేదు. వాళ్ల నవ్వుకనబడదు, వాళ్ల స్వేచ్ఛలేదుమాకు. వాళ్ల నౌకర్లందరూ నాబోటి వాళ్లే. కాదు. నేను వాళ్ళ నౌకర్లలో కూడా చేరను. వాళ్ళ కుక్కల్లో కూడా చేరను.

వాళ్ళ కంత ఆనందం ఎలా వచ్చింది. వాళ్ళని చూస్తుంటే విచిత్రంగాఉంటుంది. వాళ్ళు బుడ్లకుబుడ్లు తాగేస్తారు. రిక్షాలలో, ట్రాముల్లో, బీచిలో ఆడవాళ్ళూ మగాళ్ళూ కులాసాగా తిరుగుతారు. ఒకసారి నేను చూశాను. ఆ దొర తొడలమీద అందంగా ఉన్న యువతి కూచున్నది. వాళ్ళ పెదిమలూ పెదిమలూ కలిసాయి. వాళ్ళకింత సౌఖ్యం—విశ్రాంతి—స్వేచ్ఛ ఎలా వచ్చింది? నా ప్రశ్నకు సమాధానం తపీమని బుర్రమీద ఒక్కదెబ్బ! "వెధవా! కుక్కా!! అంటూ వళ్ళంతా చితక బాదివాడు. నేను చూడ గూడదు వాళ్ళని. అయినా నన్ను కుక్క అంటున్నాడు.

(తరువాయి 16 వ పేజీ)

డాక్టర్ సుబ్రహ్మణ్యంగారి స్మృతి

(మద్దూరి అన్నపూర్ణయ్య)

డాక్టరు సుబ్రహ్మణ్యం సామాన్యమైనవాడు కాడు. రాష్ట్రములో ఉన్నతపదవులను పొందినవాడు. జిల్లాకాంగ్రెసు కమిటీకి అధ్యక్షుడుగా పనిచేసెను. రాష్ట్రకార్యదర్శియయ్యెను. అల్ఇండియా కాంగ్రెసు కమిటీలో అనేకమార్లు మెంబరుగా నుండెను. అఖిలభారత చర్ఖాసంఘ కార్యనిర్వాహకవర్గంలో సభ్యుడుగా నుండెను. మహాత్ముని అనుచరుడు.అతను నిర్మాణకార్యక్రమమును ఓర్పుతో సాగించిన నమ్రసేవకుడు. కాని మితవాదికాడు. సాంబమూర్తి స్వాతంత్ర్య శంఖాన్నిపూరిస్తే చేదోడువాదోడై నిల్చిన ధీరుడు. డాక్టరు పట్టాభిగారికంటె తీవ్రశాసనసభాబహిష్కరణవాది. యువజనులకు స్నేహపాత్రుడు, ఆదర్శప్రాయుడు. వెర్రిఆవేశంతో చిందులు త్రొక్కి వీరనృత్యమును చేయగల ధీరుడు. శాంతముగ నిరాడంబరముగా, బండచాకిరి చేయగల సేవకుడు. అందరకు తలలో నాలుకయై మెలగేవాడు. అట్టివాడు అధిక దరిద్రముచే బాధపడి, అధిక మనోవేదనను పొంది అస్తమించాడు.

అప్పుడే అయిందియేడాది డాక్టర్ సుబ్రహ్మణ్యం గారు అమరత్వంపొంది. ఆరుమాసాలపాటు క్షయ వల్ల అమితబాధపడి ఆఖరుకు రాజమండ్రి శానిటోరియంలో 23-12-36 వ తేదీని ఆంధ్రదేశ ప్రజలకు, ముఖ్యంగా సీతానగర ప్రాంతీయులకు ఆఖరువందన మాచరించి వెళ్ళిపోయేరు. తన ఆశ్రమాన్ని కుటుంబాన్ని దేశీయులే కాపాడవలెనని ఆఖరు కోరిక కోరి అసువులు విడిచిపెట్టేరు. 1891 వ సం॥ అక్టోబరు 12 వ తేదీని పుట్టి 45 సం॥ల రెండుమాసాల 11 రోజులు జీవించి వెళ్ళిపోయేరు.

నిజంగా యిది అకాలమరణ మనక తప్పదు. అసలు బానిసదేశంలో ప్రజల కాయుర్దాయం తక్కువ. అందులో ప్రజా సేవకులకు మరీ తక్కువ. ముఖ్యంగా రాజకీయరంగంలో పని చేసినవారికి మరీ కష్టము. జైళ్ళు, లాఠీలు, ఉరి కంబాలు-యివి వారికి బహుమానాలు. అంతకంటెకూడ దారిద్ర్యం వారికి నిత్యసహచరి. వ్యాధి దానికి తోడైనచో అగ్నికి వాయువు తోడైనట్లే. రోగదరిద్రములకంటె ఘోర శత్రువులు మనుష్యునికి మరొకటిలేవు. అవసానంలో ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణుని పీడించినంత కాకపోయినను ఈరెండు శత్రువులు సుబ్రహ్మణ్యం గారినికూడ కొంతవరకు పీడించి తుదకు పొట్టను పెట్టుకొన్నాయి.

నాకున్ను, సుబ్రహ్మణ్యంగారికిన్ని 17 సం॥ల నుంచి పరిచయం, స్నేహము, సన్నిహిత సంబంధము. ముఖ్యంగా 1920 వ సం॥లో నేను సీనియరు బి. ఎ. చదువుతూ దానిని విడిచి సహాయనిరాకరణోద్యమంలో చేరడానికి ఆలోచిస్తున్నప్పుడు నాకు ధైర్యము, ప్రోత్సాహము ఇచ్చిన రాజమండ్రి నాయకులు వీరొక్కరే. ఇతరనాయకులవలె వారుకూడ నన్ను అప్పుడు నిరుత్సాహపరచియుండిన యెడల నేను జాతీయోద్యమములో చేరుటకు వెనుదీసేవాడనేమో! అప్పటినుంచి ప్రజాసేవలో వారికిని, నాకును చాలదగ్గరసంబంధం వుండుటచే వారిజీవితములోని కొన్నివిశేషములను రేపు వారి స్మారకదినం అవడంచేత ఆంధ్రలోకానికి తెలియజేయుట నావిధియని తలుస్తున్నాను.

బాల్యము

వారుపుట్టినది గుంటూరు మండలము. పెరిగినది కృష్ణామండలము. ప్రజాజీవితంలో పాల్గొని తుదకు బలియైనది గోదావరి మండలము. బాల్యములో వారు విశేష పేదరికమును అనుభవించియుండిరి.

స్కూలు ఫైనలు ప్యాసయిన తరువాత అన్నయగు శ్రీ బ్రహ్మజోస్యుల సీతారామయ్యగారి సహాయమువల్ల సుబ్రహ్మణ్యంగారు కలకత్తాలో శ్రీ మల్లిక్ గారి నేషనల్ మెడికల్ కాలేజిలో వైద్యవిద్య నభ్యసించినారు.

జాతీయభావ బీజాలు

19 యేళ్ళ యౌవనంలో శ్రీ సుబ్రహ్మణ్యంగారికి (1910 సం॥ ములో) జాతీయోద్యమానికి ప్రధానకేంద్రమైన కలకత్తా నగరంలో, దేశాభిమానానికి పెట్టినది పేరైన ఆచార్యమల్లికుగారి శుశ్రూష లభించెను. 1916 మే వరకు ఇచ్చటనే వారు విద్యనభ్యసించుటయు, వారివద్దనే కొంతకాలము వైద్యవృత్తిలో తరిఫీదు నొందుటయు జరిగినది. ఇచ్చటనే జాతీయభావ బీజాలు వారిహృదయ క్షేత్రమున గాఢముగా నాటుకొన్నవి.

వైద్య వృత్తి

హోంరూలు ఆందోళనపు రోజులైన 1916 వ సం॥ ము మే నెలలో జాతీయోద్యమాని కగ్రస్థానమగు రాజమండ్రి నగరములో వైద్యవృత్తికై దిగినాడు. పాతికేళ్ళయువకుడు, తీవ్రజాతీయభావ ప్రపూరితుడు అయిన సుబ్రహ్మణ్యం వృత్తినైపుణ్యము, మాటకారితనము, స్నేహపాత్రత, చొరవ, యివి సుబ్రహ్మణ్యంగారి సొమ్ములు, దీనికి దేశాభిమానము, ప్రజాసేవాభిలాష తోడై సుబ్రహ్మణ్యంగారికి కొలది కాలములోనే, పేరు, ప్రతిష్ఠలు, పలుకుబడి సంపాదించాయి. రాజమండ్రి వైశ్యరాజుల ప్రాక్టీసు అంతా సుబ్రహ్మణ్యంగారికి గుత్తయైపోయింది. నెలకు అయిదువందలు అవలీలగా దొరికేవి సుబ్రహ్మణ్యంగారికి. అప్పటి కాయనకు పిల్లలులేరు. తాను భార్య తల్లిమాత్రమే ఉండేవారు. అయితే విద్యార్థులలో చాలమంది ఉండేవారు ఆయనయొద్ద సహాయం పొందేవాళ్లు.

సహాయ నిరాకరణం

1920 సెప్టెంబరులో కలకత్తా స్పెషల్ కాంగ్రెసులో సహాయనిరాకరణతీర్మానం అంగీకరింపబడగానే యీయన మనసార రంగంలోకి దిగినాడు. శాసనసభా బహిష్కార సందర్భమున యీయనచేసిన వోట్లనిరాకరణ ప్రచారం అద్భుతమని చెప్పాలి. ఈయన మహావక్త. పంజాబు హత్యలను గూర్చి యీయన చెపుతూంటే సభికుల కొక్కటే కన్నీటిధార. శ్రీ చెరుకువాడ నరసింహంగారి ఉపన్యాసంలోని నవరసాలు, ఆంధ్రరత్న గోపాలకృష్ణుని ఉపన్యాసంలోనిభక్తి, హాస్యరసాలు, పట్టాభిగారి అనర్గళధార అంకెలతోకూడిన విషయపరిజ్ఞానము లేకపోయినా, సుబ్రహ్మణ్యంగారి ఉపన్యాసము గంభీరమై ఉత్సాహపూరితమై, ఉత్తేజకరమై, హృదయాన్ని ఉడుకెత్తించే. వేడిరక్తాన్ని పొంగించేది. వీరావేశంతో యువకుల్ని చిందులు తొక్కించేది. భావోద్రేకంతో మైమరపు కలిగించేది. 1921 సం॥ ములో కళాశాలల బహిష్కారం గోదావరిజిల్లాలో కొంతవరకైనా జయప్రదంగా సాగిందంటే ఆంధ్రరత్న గోపాలకృష్ణుడు, డాక్టరు సుబ్రహ్మణ్యం గార్లే ముఖ్యకారకులు.

వృత్తి విసర్జన

కాంగ్రెసు మహాసంస్థ వైద్యులవృత్తి విసర్జనము శాసించియుండలేదు. కాని సర్వస్వమును ప్రజలకర్పింప బద్ధకంకణుడైనాడు డాక్టరు సుబ్రహ్మణ్యం. నెలకైదువందల ఆదాయాన్ని అనాయాసంగా తెచ్చే వృత్తిని అవలీలగా వదలివేశేడు 1921 సం॥ ఏప్రిలు మేనెలలో. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘానికి కార్యదర్శియైనాడు. ఆంధ్రదేశమంతా సంచారంచేసి తన అనుపమానవాగ్ధాటితో ఆంధ్రులను మేల్కొలిపినాడు. ఆయన సింహగర్జనల ఫలితమే రాజమండ్రితాలూకాలో నీరుకొండ వెంకటరత్నం, మూర్తి సుబ్బారావువంటి రైతు ప్రముఖుల రంగప్రవేశం. సీతానగర పరిసరగ్రామాలలోను, కోరుకొండ, దోసకాయలపల్లి గ్రామాలలోను చిచ్చుముట్టించినది వీరే. సీతానగరం, వంగలపూడి వగైరా గ్రామాలలో నీరుకొండ వెంకటరత్నం, క్రొత్త విశ్వనాథం, శ్రీపాద వెంకట్రామన్న ప్రభృతులను, "అగ్గిదొర" (1921 సం॥ర మున రాజమండ్రిలో పోలీసుసర్కిలు ఇనస్పెక్టరుగారు) పెద్ద పోలీసు దళముతో వెళ్ళి సీతానగరంలో అరెస్టుచేయుటకు సిద్ధపడినప్పుడు యేమిజరిగిందో చూడవలసిందే కాని వ్రాయుటకు అలవికాదు. తమనాయకులను అరెస్టుచేయ వచ్చిరని వినగానే వేలకొలది జనులు గుమిగూడిరి. ఆ ప్రాంతముల కదియే మొదలు ఇటువంటి అరెస్టులు. గ్రామపెద్దలంటే కిరీటములేని రాజులని అప్పుడందరకు అర్థమైనది. ప్రజలలో ఆగ్రహోద్రేకాలు మితిమీరినవి. "అగ్గిదొర"గారి కేమిచేయుటకు తోచలేదు. వెనుక ఏజన్సీ ప్రాంతములలో కొండదొరలమధ్య పనిచేసినప్పుడు "అగ్గిదొర" బిరుదందాల్చేరే కాని ఆయన రాజమండ్రి ఉద్యోగకాలంలో చాలసౌమ్యుడుగా నుండేవాడు. "అగ్గిదొర"గారి కష్టం, పరిస్థితులలోని క్లిష్టం సుబ్రహ్మణ్యంగారి కవగాహన అయినాయి. "రేపుసాయంత్రం నిర్బంధిత ప్రముఖులందరిని రాజమండ్రిలో అప్పజెప్పుతాను. మీరు వెళ్లండి" అన్నారు డాక్టరుగారు. సరేయని వెళ్ళిపోయేరు అగ్గిదొరగారు.

దక్షిణాఫ్రికా కాలినడక యాత్ర జ్ఞప్తికివస్తోంది

అరెస్టు కాబడిన నాయకులతో రాజమండ్రికి బయలుదేరారు డాక్టరుగారు. కాలినడకమీద ప్రయాణం. దారిలోనున్న ప్రతిగ్రామంలో చిచ్చుముట్టిస్తూ, ప్రతిగ్రామమునుండి మునసబు కరణాల రాజీనామా పత్రాలు

(తరువాయి 14 వ పేజి.)

★ దేశమంతటా సమ్మెలమయమే ★

కాన్పూరు సమ్మెలు

కాన్పూరు కార్మికుల స్థితిగతుల విచారించడానికి ఒక విచారణ కమిటీని యు. పి. ప్రభుత్వం నియమించింది. దానికి ఎస్. కె. రుద్రాగారు అధ్యక్షులు. యజమానుల తరఫున కార్మికుల తరఫున సాక్ష్యాలిస్తున్నారు. యజమానులు కార్మికులు చెప్పుకొన్న కష్టాలన్నీ వట్టి అబద్ధాలే అని చెబుతున్నారు.

15 వ తేదీన మళ్ళా విచారణ జరిగింది. ఒక మిల్లు మేనేజింగుడైరెక్టరు, తెలిపిన విషయాలే ఎంతో ఘోరంగా ఉన్నాయి. "తాత్కాలికంగా పని చేర్పుకొంటానికి కార్మికులను నియమిస్తాం. శక్తిసామర్థ్యాలను బట్టి పరిమాణంటు చేస్తాం. మేస్త్రీలు నిగంకుశంగా ఉండరు. కాని రోజూ చేయవలసిన పనిచేయలేకపోతే, జీతం విగనపతాం. పని బాగుకీసులను పట్టి ఎక్కువ తక్కువ జీతాలు, చెడిపోతే అసలు జీతం బిగపట్టడం మాకు అలవాటు. పని సరిగా చేయలేకపోతే జరిమానాలు వేస్తాం. కారణం లేకుండా పనికి రాకపోతే తొలగించుతాం. యంత్రాలను నూనెపోసేందుకు కార్మికులనుండే డబ్బులు వసూలు చేస్తాం." ఇవి యజమానులు చెప్పే మాటలు, ఇక కార్మికుల స్థితి ఎలా ఉందో?

కాన్పూరు కార్మిక విచారణ మళ్ళా 16వ తేదీన జరిగింది. మిల్లు యజమానుల తరఫున సాక్ష్యమిస్తూ సింగానియాగారు "మామిల్లులోని కార్మికులు ఇష్టంవచ్చినట్లు మామీద నిందలు మోపుతున్నారు." అని కోపం తెచ్చుకొన్నాడు. సాక్ష్యం ఇచ్చారన్న కోపంతో కార్మికులను శిక్షించకుండా కమిటీ తగినచర్య తీసుకోవలెనని కార్మిక ప్రతినిధి తెలిపాడు.

కాన్పూరులో 144 సెక్షన్ కొందరిపైనుండి రద్దు చేసుకొన్నారు. కాన్పూరులో ఏర్పడిన విషమపరిస్థితుల వల్ల గవర్నరును, కాంగ్రెసుమంత్రులను, అభిప్రాయ భేదాలు కల్గినవట. వీటివిషయం ఆలోచించడానికి, స్వరాజ్యభవనం (అల్హాబాదు) లో నెహ్రూ, నరేంద్ర దేవ్, సంపూర్ణానందు, వల్లభపంతు, మొదలగు నాయకులు 15 వ తేదీన 6 1/2 గంటలు చర్చించారు.

కార్మికసంఘాల రికగ్నిషన్

నాగపూరులో, కార్మికమంత్రులు, కార్మిక ప్రతినిధులు సమావేశం అయ్యారు. కార్మికుల నివేదిక చర్చించినతర్వాత, యజమానులు ట్రేడ్‌యూనియనులను నియమిత కాలంలో రికగ్నైజు చేయకపోతే, కాంగ్రెసు మంత్రివర్గం ఒకచట్టం పెట్టుటకుతీర్మానించారు.

జీతాలు హెచ్చరాదు

కోయంబత్తూరు నేతపనివాండ్రకు జీతాలు హెచ్చించరాదంటూ యజమానుల ప్రత్యేకసమావేశం తీర్మానించింది. కార్మికులు కోరిన కోర్కెలను పరిశీలిస్తూ నేతపరిశ్రమలో లాభం లేకపోవడంవల్ల కార్మికుల జీతాలు హెచ్చించలేరట!

పాకీ పనివారల కష్టాలు

నెల్లూరు పాకీ పనివారలు మునిసిపల్ కమీషనరును, హెల్తాఫీసరు తమ కనీసకోర్కెల తెలియజేశారు. పని తగ్గించుట, పని గంటలు మార్పు చేయుట, శాశ్వత నౌకరి మొదలైనవాటిని కోరారు.

కమీషనర్, 8 గంటల పని, పాయిఖానా చేతులతో కలియబెట్టించకుండా ఉండుటకు, పాలాలను మోసుకొని పోయేందుకు బండ్లు కొనుటకు అంగీకరించారు.

సమ్మె సఫలమగుట

పూనాలో 2 వ తేదీనుండి రాగి, ఇత్తడి సామగ్రి పనివాండ్రు 500 మంది సమ్మె సాగించారు. నూటికి 33 1/3 వంతులు జీతాలు హెచ్చించడానికి యజమానులు అంగీకరించారు. సమ్మె విరమించారు.

ఉద్యోగుల సమ్మె

నెల్లూరు పర్మనెంటు ఫండు స్టాఫ్ 15వ తేదీన సమ్మె కట్టారు. సమ్మెకు కారణం, నూటికి 50 చొప్పున జీతాలకోత, మెడికల్ సర్టిఫికెట్ ఉన్నా సెలవు లీయకపోవడం.

రజక దినోత్సవం

ఆంధ్రదేశంలోని పెక్కు నగరాలలో 12 వ తేదీన రజక దినోత్సవం జరిగింది. 'చాకలి' అనే పదానికి 'రజక' అనే సంస్కృతపదాన్ని వాడాలని, షెడ్యూల్ తరగతులకు ఇచ్చే ప్రోత్సాహాలన్నీ, ఈయాలనీ, రాజధానిలో 7 లక్షలకు పైగా ఉన్న తమకు లోకల్ బోర్డ్సులో ప్రాతినిధ్యం ఈయాలని కోరారు.

రాజమండ్రిలో తాలూకారజక సేవాసంఘవార్షికోత్సవం జరిగింది. నెయ్యిమంది ప్రతినిధులు వచ్చారు.

సింహళపు కూలీలు

భారతదేశపు కూలీలకు ఓటివ్వాలని ఆందోళన జరుగుతున్నవి. కాని సింహళ స్టేటు కౌన్సిలు ఇండియా ప్రభుత్వానికి జవాబిస్తూ 5 ఎకరా లున్న వారికి గ్రామ కమిటీలు ఎన్నుకొనే వోటిస్తామన్నారు. దీనివలన ఎక్కువమంది కూలీలకు వోటుండదు. గ్రామకమిటీలే భూమిపన్ను నిర్ణయిస్తాయి. కాబట్టి ఇది కూలీలకు చిన్న భూములున్నవారికి నష్టం.

జీతాల విషయమై 1931 లో ఉన్న జీతాలు ఈయవలెనని ఇండియా ప్రభుత్వం కోరింది. సింహళ బోర్డు విచారణ ముగిసే దాకా వేచియుంది.

కలకత్తాలో విద్యుచ్ఛక్తి కార్మికుల సమ్మె

కలకత్తా విద్యుచ్ఛక్తి కార్మికులు జనవరి ప్రారంభంలో సమ్మె జరపడానికి నిశ్చయించారు. యజమానులకు, కార్మికులకు తగాదాల తీర్ప యత్నించిన మధ్యవర్తిత్వం విఫలమయింది.

యజమానుల ఏజంటు సమ్మెకట్టితే, ఉన్న సౌకర్యాలన్నీ తొలగించుతానని బెదరించాడు. యూనియను ద్వారా వంతు నోటీసులను లెక్కచేయనన్నాడు.

17 వ తేదీన ఏజంటు ప్రకటన విమర్శించుటకు యూనియను సమావేశమయింది.

కలకత్తాలో డాక్ పనివారి సమ్మె

కలకత్తా రేవులో 9 వేలదాకా పనివాండ్రున్నారు 13 వ తేదీ వఱకు 3000 మంది సమ్మె చేశారు. తమ కష్టాలని తొలగించడం, పనినుండి తొలగించినవారిని మళ్ళా చేర్చుకోవడం వారి కోర్కెలు.

పటేల్ సంప్రదింపులు భగ్నమైనవి.

ఈమధ్య అహమ్మదాబాదులో సమ్మెలు జరిగి అంతరించాయి. పటేలుగారి మధ్యవర్తిత్వం వహించారు. ఎల్లజెండా సంఘంవారిపైన, సోషలిస్టులు, కమ్యూనిస్టులపైన ఒకరాయి విసరిపోయారు.

కాని 15 వ తేదీనుండి మళ్ళా సమ్మెలు సాగుతూ ఉన్నాయి. పైకి ఎంత మసిబూసినా కార్మికుల బాధలు తీర్చందే సమ్మెలు ఎలా ఆగుతవి?

తూ. గోదావరి జిల్లా రాజకీయ మహాసభ

ఈ నెలాఖరులో తూ. గో. జిల్లా రాజకీయ మహాసభ రాజోలు తాలూకా మోరి గ్రామంలో జరుగుతుంది.

ప్రావిన్షియల్ నాన్‌అఫీషియల్ ఎంప్లాయీస్ సభ

ఈ నెల 26వ తేదీన పైసభ రాజమండ్రిలో వీరేశలింగం హైస్కూలులో జరుగుతుంది. పార్లమెంటరీ కార్యదర్శి బి యస్. మూర్తిగారు సభను ప్రారంభిస్తారు.

తాటిబెల్లపు పారిశ్రామిక కూలీలసభ

ఆంధ్రదేశ తాటి బెల్లపు పారిశ్రామిక కూలీ సంఘ మహాసభకు శ్రీ డా॥ భో॥ పట్టాభి సీతారామయ్య పంతులుగారు అధ్యక్షత వహింతురు.

మహాసభ వచ్చే నెలలో జరగటానికి కావూరి పట్టాభి రామయ్యగారు (కార్యదర్శి) తీవ్రంగా కృషి చేస్తున్నారు.

తూ. గోదావరి, కాం. సోషలిస్టు పార్టీ.

పైసంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశం కాకినాడలో గాంధీనగరం, సామిల్ కాంపౌండులో Dr. వీరయ్యగారింట్లో 26 వ తేదీ ఉ॥ 8 గంటలకును, మధ్యాహ్నము 2 గంటలకు జనరల్ బాడీ మీటింగును జరుగును.

అఖిలభారత కాం. సోషలిస్టు పార్టీ సభకు ప్రతినిధుల ఎన్నుకొనుటయు తదితర విషయాలు చర్చింపబడుననియు కార్యదర్శి వందిరి మల్లిఖార్జునరావుగారు వ్రాయుచున్నారు.

బెజవాడ తాలూకా రైతుసంఘం

పై సంఘంయొక్క సాధారణ సమావేశం 28-12-37 వ తేదీన 3 గంటలకు, కార్యనిర్వాహక వర్గ సమావేశం 2 గంటలకు బెజవాడలో జిల్లా రైతుసంఘ ఆఫీసులో జరుగుతుంది. ఋణపరిష్కార చట్టం, జమాఖర్చులు, గ్రామ సంఘాలు, తీవ్రంగా పనిచేయడాన్ని గురించి చర్చ జరుగుతుంది.

అని వీరమాచనేని రామకోటయ్య వ్రాసరిగారు తెలుపుచున్నారు.

★ జపాను సామ్రాజ్యకాంక్ష ఈనాటిది గాదు ★

ఈనాడు జపాను సామ్రాజ్యానికి మంచూరియా గురియైంది. దానిని ఆర్థికంగా దోపిడి చేయడానికీ, మిలటరీబలం నెలకొల్పడానికీ వినియోగించుకొంది. దానినాధారంచేసుకొని రెండవ దాడి సాగించింది జపాన్.

ఉత్తర చైనాను ఆక్రమించడం ఈనాడు తలపెట్టింది కాదు. మంచూరియాను కాజేసిన నాడే ఉత్తర చైనా వారి మనస్సులో ఉంది. ఆర్థికంగాను, ప్రాముఖ్యత లోను మంచూరియాకు ఉత్తర చైనా లోని 5 రాష్ట్రాలకు దగ్గర సంబంధం వుంది. మొదట మంచూరియాలో కాస్త, కాలుపెట్టి, బలం కూర్చుకొని ఈనాడు ఉత్తర చైనాపైబడింది జపాన్.

ఉత్తర చైనాలో 9 కోట్ల పైగా జనాభా ఉన్నారు. ఇంతకంటె మంచి వర్తక ప్రదేశం జపాన్‌కు వేరే లేదు. ప్రతి సంవత్సరం జపాన్ ఉత్తర చైనాలో 20కోట్ల డాలర్ల వస్తువుల్ని దిగుమతి చేస్తుంది. ఈ దిగుమతి వలన విదేశ పెట్టుబడిదారులతో పోటీ చేయవలసి వస్తున్నది జపాన్‌కు. మంచూరియాను జయించడం వల్ల ఉత్తరచైనా విడిపోయింది. దానితో మంచూరియా వర్తకం పడిపోయింది. మళ్లా మంచూరియావర్తకం వృద్ధి కావాలంటే మార్కెటు సంపాదించాలి. మంచూరియాకు ముఖ్యమైన మార్కెటు ఉత్తర చైనా. ఒక్క మంచూరియా వల్ల జపానుకు లాభం లేదు. మంచూరియాకు దిగుమతి చేసే వస్తువులు దిగుమతే గాకుండా ముడివస్తువులు తేలికగా దొరకాలి.

ఉత్తర చైనాలో 5 రాష్ట్రాల లోను ఇనుము, నూనె, రాగి, బంగారం, దొరుకుతాయి. ఒక మహాయుద్ధం ప్రారంభింప వలసి వస్తే ఉత్తరచైనా చేతిలో ఉంటె జపాన్‌కు కావలసిం దేమిటి? ఇంతే గాదు. ఈనాడు ఇండియా, అమెరికాల నుండి తెప్పించుకోవలసిన 40 కోట్ల 'యన్ను'ల ప్రత్తికొనకుండా సరిపోతుంది. ఇంకా పాడి పంటలతో సుభిక్షంగా ఉన్న ఉత్తర చైనా జపాను చేతిలో పడితే నేడు వెన్న-మజ్జిగ పశు సంపద లేక కొట్టుకులాడ నవసరం లేకపోతుంది.

ఇక రెండవ విషయం. జపాన్ సామ్రాజ్య విస్తీర్ణానికి ముఖ్య కేంద్రం ఉత్తర చైనా. ఉత్తర-దక్షిణ చైనా రైల్వేలు హోపై లో కలుస్తాయి. పీపింగ్-సుత్యాన్ లైన్, పశ్చిమోత్తరచైనా, మంగోలియా రిపబ్లిక్‌లకు కేంద్రం. ఈ కేంద్ర స్థానాలు ఆక్రమించడం, ఉత్తర చైనా సముద్ర తీరంలోని రేవులన్నీ స్వాధీనం అవడం వల్ల జపాన్‌కు అనేక లాభాలు ఉన్నాయి.

(1) రష్యా అమెరికా, బ్రిటన్‌ల మీద దేనిమీదైనా యుద్ధం చేయడం తటస్థించి నపుడు వారె పమా తూర్పు తీరాన "బ్లాకేడ్" నిర్మించ కుండా ఉండటం.

(2) ఉత్తర చైనాను కేంద్రంగా పెట్టుకొని, అటు దక్షిణ, మధ్య ఆశియాలను ఇటు సోవియటు రష్యా పైకి దాడి సల్పవచ్చు. తన సంకల్పం నెరవేరటానికి జపాన్ చాలా యెత్తులు వేసింది. నాంకింగ్ కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉన్న 5 రాష్ట్రాలకు 'రాష్ట్రీయ స్వాతంత్ర్యం' కావాలని ప్రేరేపించింది. అంటే ఉత్తర చైనాను చీల్చి, 'రాష్ట్రీయ స్వాతంత్ర్యం' అని చెప్పి, మంచూరియా లాగానే ఒక 'కీలుబొమ్మ'తో జపాన్ రాజ్యం ఏలుకో వచ్చునని తలచింది.

తుమ్మల వెంకటరామయ్య

1935 లో టీన్‌స్టిన్ లో జరిగిన ఏదో ఘటనల ఆధారం చేసికొని జపాన్ చైనా కేంద్ర ప్రభుత్వాన్ని ఈ క్రింది కోర్కెలు కోరింది. (1) హోపై గవర్నర్‌ను రద్దు చేయడం (2) కుమిన్‌టాంగ్ పార్టీని హోపై లో రద్దు చేసి, ఇతర దేశభక్త సంఘాలను అణచడం (3) మంచూరియా లోని 100,000 సైనికుల హోపై నుండి మరలించడం.

చైనా ప్రభుత్వం జపాన్ కంటె కమ్యూనిస్టులను అణచడంతో సంతృప్తి పడింది. దాని ఫలితంగా జపాన్ మరికొన్ని కోర్కెల కోరింది. (1) పీపింగ్ రాజకీయ కౌన్సిలు రద్దు చేయడం (2) హోపై లోని బ్లూషర్టు సంఘాన్ని రద్దు పఱచడం (3)కేంద్ర ప్రభుత్వ సైన్యాల నన్నింటిని మరల్చడం.

నాంకింగ్ ప్రభుత్వం లొంగినకొలదీ జపాన్ దాడి ఎక్కువ చేసింది. చాహార్ లోని కొన్ని భాగాలు ఆక్రమించుకొంది. రాష్ట్రానికి సన్-చి-యువాన్‌ను గవర్నరుగా నియమించింది. ఇంతటితో ఆగ లేదు. జపాన్, చైనాలోని సైనిక రాజకీయ మహానాయకులంతా 1935 అక్టోబర్ ప్రాంతాల కొన్ని ప్లాన్‌ల వేశారు. అందులో ఉత్తర చైనాలో ఒక రాజ్యం స్థాపించడం ముఖ్య మైనది. ఆ రాజ్యానికి "కమ్యూనిస్టు వ్యతిరేక ప్రజాస్వామ్య స్వాతంత్ర్యసభ" అంటూ ఒకపెద్ద పేరు పెట్టారు. దానికి పీపింగ్ రాజధానిగా ఉండాలనీ నాంకింగ్ ప్రభుత్వంతో సంబంధం లేకుండా తామే పన్నులు వసూలుచేస్తూ ప్రభుత్వం నడపాలనీ తలచారు. పైగా వారికి జపానువారు సలహాదారులట! మరొక కమిటీ 'కమ్యూనిస్టు అపాయం' పార ద్రోలటానికి నియమించాలని యత్నం. కాని ఈ ఎత్తులన్నీ పారాలంటే ఈ ముఖ్యమైన రెండు విషయాలు కావాలి.

(1) రాష్ట్రీయ స్వాతంత్ర్యం కావాలంటూ ప్రజా ఉద్యమం. (2) పైగా ఆ కొత్త ప్రభుత్వాలన్నీ జపాన్‌కు లోబడి శక్తివంతంగా ఏలగలిగే సైనికాధిపతి.

జపానుకు ఈరెండూ లభించ లేదు. జపాన్ లంచాలు తిన్న కొందరు దేశ ద్రోహులు అక్కడక్కడ గోలచేసినా, కేంద్ర ప్రభుత్వం అణచ గల్గింది.

ఇక ఇక్కడ లాభంలేదని తలచి జపాన్ హోపై రాష్ట్రంలో కొన్ని జిల్లాలకు 'స్వాతంత్ర్యం' ప్రకటించి, ఉత్తర హోపై రైల్వే ఆక్రమించ దానికి సైన్యం పంపింది. చైనాకేంద్ర ప్రభుత్వం సంధికి దిగవలసి వచ్చింది. దానిలో హోపై- చాహార్ రాజకీయ 'స్వాతంత్ర్య' కౌన్సిల్‌ను రికగ్నైజ్ చేసింది. దానికి సన్-చీ-యువాన్ చైర్మెన్ అయాడు. జపాను సైనికులు "సలహాదారులు" అయ్యారు. కాని ఉత్తర చైనా మాత్రం దక్కలేదు.

అనాడు విఫల మయిన కోర్కెను సాధించడానికే జపాను ఈ యుద్ధాన్ని ప్రారంభించింది. ఒక నగరం తర్వాత ఒకదాన్ని బాంబులతో నాశనం చేసికొంటూ వచ్చింది. చివరకు నాంకింగ్ పతనంతో ఉత్తర చైనా యుద్ధ నాటకం విషాదాంతంగా పరిణమించింది. కమ్యూనిజాన్ని ప్రతిఘటించే ప్రజాస్వామ్య పరిపాలన అంటూ ప్రకటించింది. పసిపిల్లలను, స్త్రీలను వృద్ధులను— అమాయక ప్రజలను బాంబులతో హత మార్చడం ప్రజాస్వామ్యమా? కమ్యూనిస్టులను పూర్తిగా అణచిన జంగ్ కై-షెక్ జాతీయ ప్రభుత్వాన్ని కూలదన్నడం కమ్యూనిజాన్ని ప్రతిఘటించడమా? ఈ ఘాతుక కృత్యాల్ని— ఈ మానవ సంహారాన్ని— ఈ పట్ట పగటిదోపిడిని— మృత్యు స్వరూప మిలటరీ ఫేసిజాన్ని— "ప్రజాస్వామ్యం" అంటే, ఇక ఆపదం భాషా ప్రపంచం లో....

● కాంగ్రెసు కమిటీ ఎన్నికలు ●

— సభ్యులకు విజ్ఞప్తి —

ఈనెల 25 వ తేదీ శనివారం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఎన్నికలు జరుగనున్నవి. అఎన్నికలలో తుని తాలూకాయందలి కాంగ్రెసు సభ్యులెల్లరు (అనగా పావలా చందాలిచ్చిన వారు) ఒకఅభ్యర్థినిఎన్నుకొని రాష్ట్రకమిటీకి సభ్యునిగా పంపవలసియున్నది.

దేశమందలి వివిధ కాంగ్రెసుకమిటీలు తీర్మానించిన మీదటనే శాసనసభలలో కాంగ్రెసువారు ఉండి తీరాలిఅని నిర్ణయింపబడెను. ఆశాసనసభ్యులు ఏయే హక్కులకై పోరాడవలెనో నిర్ణయించేది కూడా కాంగ్రెసు కమిటీలే. కాంగ్రెసువారు మంత్రిపదవులు స్వీకరించవలెనో, స్వీకరించరాదో అను విషయమును అనేక కాంగ్రెసు కమిటీలు చర్చించి, తుదకు అ. భా. కాంగ్రెసు వర్కింగుకమిటీ స్వీకరించి తీరాలి అని తీర్మానించి యుండెను. శాసనసభ్యులు, మంత్రులు ప్రజల హక్కులకొరకు సరిగా పోరాడుచున్నారో లేదో తనిఖీచేసేవి యీకాంగ్రెసు కమిటీలే. సరిగా పోరాడకపోయినచో అట్టిశాసనసభ్యులనుగాని మంత్రులనుగాని తొలగించగలిగిన సంస్థలు కాంగ్రెసుకమిటీలే. ప్రతియేటా దేశంయొక్క రాజకీయ కార్యక్రమాన్ని నిర్ణయించ వలసినది కాంగ్రెసు కమిటీలు. కాంగ్రెసు కమిటీలు లేనిదే కాంగ్రెసు సంస్థఉండదు. కాంగ్రెసు తరపున శాసన సభ్యులూఉండరు. మంత్రులూఉండరు.

ఇట్టి కాంగ్రెసు కమిటీలలో మన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ అగ్రస్థానము నలకరించి యున్నది. దానిలో 233 రు సభ్యులుందురు. వారిలో ఒకరిని మీరు ఎన్నుకొని పంపవలెను. అతడే హరిపూర్ కాంగ్రెసు మహాసభకు కూడ ప్రతినిధిగా పోవుటకు హక్కు గలిగి యుండును.

కనుక 25—12—37 వ తేదీని తుని తాలూకాలో జరుగు ఈఎన్నికలలో తమకు యిష్టమైన ఒక కాంగ్రెసువాదిని, ప్రజలహక్కులకొరకు పోరాడగల కాంగ్రెసు వాదిని, బ్రిటిషు ప్రభుత్వంతోనూ జమీందారీ సాహుకారీ పద్ధతులతోనూ ధైర్యంగా పోరాడే కాంగ్రెసువాదిని. యీకమిటీకి మీరు సభ్యునిగా పంపవలసియున్నది.

తుని తాలూకా నియోజకవర్గమునకు నేనొక అభ్యర్థిగా నిలుచుచున్నాను. 25 వ తేదీని జరుగనున్న ఎన్నికలలో తమ వోట్లను నాకిప్పించవలెనని కోరుచున్నాను.

ఇట్లు,
కంభంపాటి సత్యనారాయణ,
తుని.
16—12—37

కేశనకుఱ్రి ఎస్టేటు

(ఎస్టేటురైతు)

కేశనకుఱ్రు కపిలేశ్వరపుర జమీందారీ గ్రామము. ఇక్కడ ప్రజలు పడే బాధలు విపరీతమైనవి. ముందు వ్యవసాయ కూలీల స్థితి విచారించుదాం.

10 లగాయితు 5 గంటల వరకు రైతు చేలో పని చేస్తే నీలుగుంచాల్సి 6 శేర్లు కూలి యిస్తారు. జమీందారు చేలో ఉదయం 9 లగాయితు రాత్రి 7 గం॥ ల వరకు చేస్తే మంచెడు గాని 5 శేర్లు గాని యిస్తారు. కాని జమీందారుగారి మంచము 7 తవ్వలు మాత్రమే. రైతు పొలము వెళితే కూరకాయలు గాని పొయిలోకి కంప, కమ్మ, మొదలైనవి తెచ్చుకోవచ్చును. చేనివిషయములో అట్లు కాదు. కొబ్బరికమ్మ మొదలగునవి పుచ్చి యిరుత్తు మన్నం కాల్చుకు అమ్మకం లేకపోతే కపిలేశ్వరపురం ఎగుమతి. జమీందారుగారి పనికి అరనిముషం ఆలస్యమైతే పనిలో నడుమువత్తితే, ప్రక్కవాళ్ళతో మాట్లాడితే జరిమానా.

ఇక కాపురముండే ఇండ్లకు చేరియున్న భూములు రైతులక్రింద యున్నప్పుడు రెండు తల్లికొండ్రల వాడుకల్లు యిండ్ల ప్రక్కను పనలి సాగు చేసేవారు. అవి జమీందారుగారి చేతిలో కలసిన తరువాత మడినేల దడిలో కూడా మూనలు నాటుతున్నారు. అందుచే దోమ్మయెక్కువై రోగాలు వృద్ధి యగుచున్నాయి.

గ్రామ మొత్తం మీద 1 1/2 ఎ॥ ల భూమిలో మట్టి మాత్రము గుండాలు చేయుటకు పనికి వస్తుంది. అది పూర్వము గయాళ్లుగా యుండేది. కొద్ది రోజుల క్రితం కోవారు అచ్చట బత్తాయితోట వేయించి మమ్మల్ని మట్టి తీసుకోనియకుండా ఆటంకపర్చారు. నేడు కాలువలోని బురదమట్టితో గుండాలు చేయవలసి వచ్చింది. రెండురోజులైనా నిలచుటలేదు. అల్యూమినియం సామానులు అధికమైపోయాయి. ఆరోగ్యాలు పాడైపోయాయి. నమ్ముర్లు, ప్రజలు గోల.

చెరువులు గాని, కాలువలు గాని ఎన్నడు మరమ్మతు చేసిన పాపాన పోనందున మేట వేసుకుపోయేయి. అందు చాకళ్ళ చెరువులో కొబ్బరితోటవాడకు ఒక మూల చిన్న గుంట ఉంటే దానికి కూడ నెళ్ళకుండా త్రోవకు కంచె వేశారు. ఇక నూతులు త్రవ్వి ఆనీటితో ఉతుక్కుందామంటే ఆనూతుల త్రవ్వకాలం పట్టాగట్టి యిచ్చివేశారు. అందువల్ల గుడ్డలుతుకుటకు పడే బాధ చెప్పనలవిగాకుండా యున్నది.

స్వంత చేరి మొదలు పెట్టినపుడు కమ్మరిగవరయ్యను కమ్మరం, వడ్రం చెయ్యడానికి కుదిర్చారు. రెండు సంవత్సరాలు చేశాడు. 30 కాణిలు యివ్వవలసింది. ఒక్క గింజైన యివ్వలేదు. అడిగితే రేపు మాపు యని, హుజూరుకు వ్రాశామని చివరకు సున్నచుట్టేరు. తరువాత మరొకరిని మార్చారు. వారికి కూడా బకాయిలు పడ్డాయి.

10 సం॥ ల క్రితం తిక్కరప్ప చెరువు గట్టుమీద కొంప కట్టుకొనుటకై సదరు గవరయ్య దరఖాస్తు పెట్టుకుంటే కుంచెడు నేల మంజూరు చేసేరు ఎస్టేటు వారు. అచ్చట 130 రు॥ లు ఖర్చుపెట్టి మెరక వేసి తాటాకు యిల్లు గట్టేడు. కొద్ది రోజులక్రితం, అతడు గ్రామంలో లేనిసమయాన యిల్లు పీకి ఒక్క తాటాకుగాని, సామాను గాని లేకుండా మాయం చేసేశారు. అతడు యీ స్థలానికై చెల్లించే కట్టుబడికి రశీదు యిచ్చే ఆధారమే లేదు. అట్లు అతడొక్కని విషయములోనే గాదు. చాలామందికి యిదేపంథా. విసుకెత్తి, విశేషమైన గడబిడ చేస్తే ఒకసారి 6 రు. లు శిస్తు బకాయికి దావా, జప్తు వేలం మొదలగుఖర్చులు చేర్చి రు 30/- లు చెల్లిస్తే రూపాయి మూగదు, అణాకాను చెడ్డదని సాయంకాలంవరకు త్రిప్పి త్రిప్పి "బాకీ ముట్టినది" అన్న ఒక్కమాట వ్రాసి యిదే రశీదు అని యిచ్చిరి. దానిని ఆతడు చాలామందికి చూపించి తిరుగ గుమస్తాకే యిచ్చివేసెను.

అత్తవారు యిటుకఆవము ఒక రైతు చేలో కాల్చుకుంటే, ఆరైతు జాయింటు కుటుంబముయొక్క శిస్తు బకాయికై 80 వేల యిటుక రు 80/-లకు తామే పాడుకున్నారు, ఆసొమ్ము వాయిదా లోపున చెల్లించబూనినను తీసుకొనక తుదకు ఆయిటుక తీసుకవెళ్ళి తాణా గోడలు, గదులు, గానెలు కట్టించుకొనిరి.

ఒకరైతు జిరాయితీభూమిలో యిల్లు కట్టుకుంటూ యుంటే, ఎస్టేటు యుద్యోగులు అనుదినమూ చూస్తూ యూరకొని గోడలన్ని పైకి లేచినతరువాత కట్టుట పనికిరాదని ఆపుచేసిరి. ఆమొండి గోడలు బోడి గుమ్మములు అలాగే యున్నవి,

ఈమధ్య 4 గురు పేదరైతులు కాపురముండే యిండ్లు, చేరే భూములలోకి పాటిమట్టికొరకై శిస్తుబకాయిలక్రింద వేలంవేసి ఎస్టేటు వారే పాడుకున్నారు.

రైతులు చెల్లించవలసిన పన్ను ఎంతో, బకాయి యెంతో చెప్పరు. చెల్లించినవాటికి సరియైన రశీదు యివ్వరు. సంవత్సరమునకు రు 1500లు చెల్లించవలసిన ఒక రైతు. శిస్తు క్రిందను, తన పెదతండ్రి శిస్తు బకాయి క్రింద వ్రాసియిచ్చిన దస్తావేజు బాకీ క్రిందను ఏటేట 22 లేక 23 వందల రూ॥లు చెల్లించేవాడు అట్లు 10 సం॥లు గడచేయి ఒక్క రశీదైన యిచ్చియుండలేదు. కాని పాత తాణేదారుని తీసివేసే సమయాన రు 15 వేలు బాకీ తేల్చేరు ఇంతకు ఆదస్తావేజు రు 3000లు మాత్రమే. వడ్డీ లేనేలేదు. రైతు గోలపెడితే ఇదివరలో యితరుల బాకీ గురించి వేలంవేసిన ఆతని లంకభూమి 3 ఎకరముల భూమి వదలివేయుటకు, 12 వేలు చెల్లించిన బాకీ యావత్తు రద్దుచేయుటకు జమీందారుగా రంగీకరించిరి. ఆస్తి అమ్ముకుని ఆవిధంగా చెల్లించినా ఆ 3 ఎ॥లు మాత్రము వదలలేదు. అదే రైతు తాలూకు 30 ఎ॥ల భూమి ముంపుచే విశేష నష్టము కలుగుతుంటే, ఎస్టేటువారిని తూము వేయించమని, కాలువ బాగుచేయించమని ఎన్నో సార్లు చెప్పితే పెడచెవిని పెట్టేరు. ఆ భూమికి ఎ 1 కి రు 18/- లు జమీందారీ శిస్తు. సన్ను తప్పిందిగాదు. ఫలితం మాత్రము సున్న. ఆభూమి ఏటేట 5 ఎ॥ల చొప్పున 1346 ఫసలినాటికి యావత్తు చెరిలో చేర్చేశారు. నేడు తూములు. కాలువలు ఒకటొరకంగా తయారయ్యాయి. ఈవిధంగా ఆ 150 ఎ॥ల రైతు సెంటు భూమి లేకుండా పోయాడు. ఆదేషేషమున అనేకమంది రైతులు కూలీలుగా మారిపోయారు.

జాయింటుపట్టాలు విడదీయక ఒకరిపన్ను మరొకరిమీద వసూలు. ఎవరైన అడిగితే "వారి వద్ద నీవు వసూలు చేసుకో లేకపోతే మాకు తోచినప్పుడు నీది, వానిమీద రాబడతాము" అనిజవాబు. చెరి మధ్య రైతు భూములుంటే వాటి నేదోవిధముగ కలుపుకొనుటకు ప్రయత్నాలు. అందులకై జాయింటుపట్టాలు ఎక్కువగా ఉపయోగ పడుతున్నాయి.

బకాయి గురించిగాని వేలం నోటీసుగాని తెలిసికొనుటకు రైతు కవకాశము లేదు. భూమి ఎవరిపేరనో లెక్కలలోఉటుంది. వారు చచ్చినా భూమిని వదలిపోయినా వీరి లెక్కలలో అట్లే ఉంచుతారు. కాబట్టి రైతుకు తెలియకుండానే భూమి యావత్తు వేలం వేయడానికి అవకాశా లేర్పడ్డా...

చాలామంది రైతులు యిండ్లు పొలములలో కట్టుకున్నారు. నేడు ఆభూములు చాలాభాగము చేరిలో కలసిపోయేయి. అందువల్ల ఆయిండ్ల చుట్టూ కంచె వేసిరి ఎస్టేటువారు. దూడ వచ్చినా కోడివచ్చినా తంటా. కొద్ది పెట్టుడమో, నష్టము వసూలుచేయడమో తప్పనిసరిమాట. కాని ఎస్టేటు తెగలు 100 లేక 150 దూడలు రైతు చేలో పడి ధ్వంసము చేసినా నోరెత్త కూడదు.

గ్రామమధ్య "సమ్మరి బండ" అని ఒక గొయ్యి కలదు. దానిలో నీరు నిలిచి చుట్టూయున్న యిండ్లు కూలిపోతున్నాయి. ఎంతచెప్పినా ఎస్టేటువారు వినకపోతే కలెక్టరుగారికి తెలియపర్చుకుంటే తూముకు అడ్డు వేశారు. కాని మరమ్మతు లేక మొదల యధాప్రకారమే సిద్ధమయింది.

జమీందారుగారు ఈ గ్రామం యిప్పటికి ఒక్కసారి (మొన్న ఎలక్షనకు తప్ప) వియానేలేదు, రాకరాక వచ్చేరు. ఒక చిన్న కోరిక కోరదామనుకొని మంచినీటి నూతి మరమ్మతు గురించి మనవి చేసుకుంటే "ఇంతోటిదానికి నేను గావాలా" అని తుస్సుమనిపించేరు, "అమ్మ పెట్టా పెట్టదు అడుక్కు తినా నియ్యదు" అన్నట్లు గ్రామంలోని మంచినీటి చెరువులు తాము మరమ్మతు చేయుటలేదు. తాలూకా బోర్డువారు బాగు చేస్తామని రోడ్డు తెస్తే అటంకపర్చారు. ఇప్పటికి ఆరోడ్లు అట్లేపడి ఉన్నాయి.

ఇక ఒక్క విషయం. అదే యుద్ధభూమి ఆక్రమణ. తమ పశువుల మీదు తిన్నగవలనని కవముల దగాన పర్చుటకై ఏటిపకంచను 2 1/2 గ॥ వెడల్పు పీలిక మాత్రము వదలి మిగిలిన దానిని అడ్డు గట్టేరు.

ఈ విధముగ శ్రీ కపిలేశ్వరపురం & కేశనకుఱ్రు ఎస్టేట్ల జమీందారుగారు కేశనకుఱ్రులో పరిపాలన సాగిస్తున్నారు.

ఈ బాధలు పడలేక విసిగి, విరక్తిచెంది నెలరోజుల క్రితం వ్యవసాయపు కూలీలు యావన్మంది జమీందారుగారి పనిలోనికి వెళ్ళకుండా సమ్మెజేసిరి- జయప్రదముగా సాగుతూయున్నది. నవంబరు 24 తేది రాత్రి శ్రీయుత కళావెంకటారావు M. L. A. గారు వేంచేశారు. గ్రామంలోని యావన్మంది పురుషులు సభకు హాజరయ్యేరు. ఆ సభలో వారి సంఘశక్తిని పొగడుతూ కేశనకుఱ్రి వీరులనభినందించారు.

ప్రజలు తమ యిబ్బందులను, కోర్కెలను వ్రాతమూలమున దాఖలు చేసుకొనగా. చూచి, అవి అన్నియు చాలా న్యాయమైనవనియు ఈడేరుటకై జమీందారుగారితో మాట్లాడెదననియు, అంగీకరించకపోయిన సమ్మెకు తానే నాయకత్వము వహించి నడపించెదననియు, పొరుగూరు కూలిలు గాకుండ వీరికే దినమునకు 6 శేర్లు చొ॥న కూలి యిచ్చి పని చేయించుకొందురనియు వెంకట్రావుగారు సెలవిచ్చిరి. ఆ సభలో అవన్నియు తాణేదారుగారు అంగీకరించిరి. మరునాడేసమ్మె విడిపోయెను. జమీందారుగారు "యథా ప్రకార సిద్ధిరస్తు" అని మామూలు ఆట ప్రారంభించారు. తమ స్వగ్రామమునుంచి కూలీలను దింపి పని పూర్తి చేసుకున్నారు. పిలిచిన వాళ్ళకైన అన్నప్రకారము యివ్వలేదు. ఈ సంగతి 'కళా'వారికి తెలియచేస్తే మెడ్రాసునుంచి వచ్చిన పిమ్మట "చూద్దాం" అన్నారు.

నేటి ప్రపంచం

★ 1935 లో ★ అనుకూల వాతావరణం ★ రష్యా పరిస్థితి
ఈనాటి వైఖరి ★ రష్యా అభివృద్ధి ★ జపాను ఘాతుకం

1935 లో

సరిగ్గా రెండేళ్ళక్రితం 1935 అక్టోబరు 13, 16 వ తేదీలలో జపాన్ హేమాహేమిలంతా కలిసారు, ఆమీటింగులలో జపాన్ జనరల్ స్టాఫ్ డైరెక్టరు ఒకామురా, చైనాలోని జపాను సైనికుల నాయకుడు జనరల్ టాడా—నాజీ, జపాన్ సైనికోద్యోగి అలోన జనరల్ హిషోఫార్—వీరందరూ ఉత్తర చైనా ఆక్రమించుకోవడానికి ఎత్తులు వేశారు. వారి ప్లాను ఉత్తర చైనాను ఆక్రమించడం. దానికి కమ్యూనిస్టు వ్యతిరేక ప్రజాస్వామ్య ప్రభుత్వం అని పేరుపెట్టడం. పీపింగు నగరంలో రాజ్య వ్యవహారాలన్నీ నడపటం. ఇదీ ఎత్తు. ఇంతేగాదు ఉత్తర చైనాలోని రాష్ట్రాలకు 'స్వాతంత్ర్యం' ప్రకటించి జాతీయ ప్రభుత్వాన్ని చీల్చి, తమ కీలుబొమ్మల్ని ఆ రాష్ట్రాలలో ఆడించడం. కాని ఆనాడు జపాను పన్నిన ఆటలు సాగలేదు. కాని నేడు— 1937లో ఉత్తర చైనా వశమయింది. ఇది వరకు తలచినట్టుగానే 'కమ్యునిస్టు వ్యతిరేక ప్రజాస్వామ్యం' ప్రకటించారు. పీపింగ్ నగరాన్నే రాజధాని చేశారు. కాని ఒక కీలుబొమ్మను ఆడించడం తొందరపాటు అంటున్నారు. 1935లో అపజయం పొందిన జపాన్‌వ్యూహం నేడెందుకు సఫలమయింది?

అనుకూల వాతావరణం

1931లో ఫ్రాంసు ఇంగ్లండులు ఆర్థికమాంద్యంలో తగుల్కొన్నారు. వాళ్ళ వ్యవహారం చూసుకుంటూ కాలం గడిపారు. ఈ సంవత్సరం మరింత చిక్కు తెచ్చిపెట్టింది. స్పైన్‌లో ఫాసిస్టులు యుద్ధం ప్రారంభించడంవల్ల యూరప్ రాజకీయాలతోనే ఈ రెండు దేశాలకు చేతినిండా పని వుండిపోయింది.

ఇక రెండవది. ఫ్రాంసు ఇంగ్లండులు నాన్ ఇంటర్వెన్షన్ అంటూ లోకానికి ప్రదర్శించేందుకు ఒక నాటక మాడినా, ఫేసిస్టుల దారికేమీ అడ్డు రాలేదు.

మూడవది, సోవియట్ రష్యాకు, చైనాలోని శత్రువులకు విరుద్ధంగా జపాన్, ఇటలీ, జర్మనులతో "కమ్యునిస్టు ఇంటర్నేషనల్‌కు వ్యతిరేక సంధి" చేసికోవడంతో బలం చిక్కింది.

నాల్గవది ఇటలీ జర్మనీలు ఆసియాఖండంలో 'మార్పు' లను ఆహ్వానించుతామని చెప్పడం.

అయిదవది బ్రిటన్ స్నేహ భావంతో తనతో చర్చలు సాగించుతామని తెల్పడం.

ఇక ముఖ్యమైనది చివరి విషయం. ఇంపీరియల్ కాన్ఫరెన్సులో పసిఫిక్ సముద్ర వ్యవహారాలను గురించి ఆస్ట్రేలియా ప్రతినిధికి బ్రిటన్ చెప్పిన జవాబు. అమెరికాతో తూర్పు భాగాలందు సహకారం చేయడానికి నిరాకరించే స్వభావాన్ని వెల్లడించింది.

ఇలా స్పైన్ విషయంలో ఫ్రాంసు, ఇంగ్లండుల అసమర్థత, కమ్యునిజానికి వ్యతిరేకంగా జపాన్ ఇటలీలు కలవడం, ఈనాడు బ్రిటన్ ఒకవిధంగా అమెరికా- జపానులకు వైషమ్యం వస్తే తటస్థంగా ఉంటానని హామీ ఇయ్యడం జపాన్‌కు ఆత్మవిశ్వాసం కల్గింది. చిరకాలంనుండి వాంఛిస్తున్న ఉత్తర చైనాను కబళించింది.

సోవియట్ రష్యా పరిస్థితి

ఈ ఆక్రమణవల్ల రష్యా పరిస్థితు లెలా ఉంటాయి? రష్యా ప్రపంచశాంతి కావాలని కోరుతున్నది. కమ్యునిస్టులు యుద్ధ వ్యతిరేక ప్రచారం చేస్తున్నారు. అంతమాత్రాన ముక్కుమూసుకొని కూర్చుంటున్నారని అర్థంకాదు. లండన్‌లో సోవియట్ రాయబారి మైస్కీ రష్యావిప్లవ వర్ధంతినాడు మాటాడుతూ" రష్యాకు అటు పడమటఇటుతూర్పునుండిసలిపే దాడిని ఎదుర్కొటానికి కావలసినంత సైన్యం ఉంది. శత్రుదేశాల చొచ్చి యుద్ధం చేయగల సైనిక ఆయుధబలం ఉంది. కాని ఈనాడు జారుప్రభుత్వం లేదు. మనం ఈనాడు శాంతి నెలకొల్పాలి" అని అన్నాడు. సోవియట్ ఎన్నికలలో మాటాడుతూ లిట్వినాఫ్ గూడా "మామీద చేయివేశారా నలుసులోకి లేకుండా అణచివేస్తాం" అని అన్నాడు. కాబట్టి రష్యా స్వీయ రక్షణకు ఏమాత్రం వెనుకంజ వేయదు.

రెడ్ ఆర్మీలోని కుట్రలు బయల్పడి 'తుఖాచెవెస్కీ'కి మరణదండన విధించడంతో జపాన్ ఆశలు కొంత సన్నగిల్లాయి. అముర్‌నదిమీద జపాన్‌వారు చేసిన దౌర్జన్యానికి రష్యా మళ్ళా తలయెత్తకుండా దెబ్బగొట్టింది. పాపంఏదో ఒకసారి పరీక్షచేద్దాం అనుకొన్న జపాన్‌కు పెద్దఅవమానం జరిగింది.

రష్యా అభివృద్ధి.

రష్యాపరిస్థితులు అవగాహనంచేసికొనే టప్పుడు దాని చరిత్రకూడా కొంతత్రవ్వాలసి ఉంటుంది. రష్యా విప్లవం జరిగి ఇరువదేండ్లయింది. ఈఇరువదేండ్లలో సూ ఇతరదేశాల శతృవులను అణచింది. వర్గశత్రువులను నాశనం చేసింది. కుట్రదారులను కూలదన్నింది. పంచవర్ష ప్రణాళికలతో ఒకవిజయ యాత్ర సాగించింది. ఈనాడు ఆయుధబలం, సైనికబలం, అన్నిదేశాల పీడితవర్గాల సానుభూతి రష్యాకుఉంది. ఈనాడు రష్యా యుద్ధానికి దిగితే 1918 లో లాగా తిండికి ఆయుధాలకు మనుష్యలకు బాధపడ నక్కర లేదు. ఒక్క అమెరికాను తప్ప చాల పరిశ్రమలలో తక్కిన ప్రపంచాన్నంతా తలదన్నింది. ఆయుధ బలం విషయములోకూడ స్పైన్‌లో రష్యన్ విమానాలకు ఫేసిస్టు విమానాలు చాలవని తేలిపోయినది. ఇంతేగాదు, రష్యాలో ప్రథమ పర్యాయం, ప్రజాస్వామ్య పద్ధతిని జరిగిన ఎన్నికలలో కమ్యూనిస్టులకు అఖండ విజయం కల్గింది. 855 గురు కమ్యునిస్టులు— (అందులో 184 గురు స్త్రీలు) వచ్చారు. దాని నిబట్టి కమ్యునిస్టుల, అంతర్జాతీయ కమ్యునిస్టుపార్టీ సలహాలు సోవియట్ రష్యాబలాన్ని మరింతవృద్ధి చేసినయి. 1935 నుండి అంతర్జాతీయ కమ్యునిస్టు పార్టీ అవలంబించిన "యునైటడ్‌ఫ్రొంటు" ఎత్తుల వలన ఫాసిస్టువ్యతిరేక సంఘాలు బలపడ్డాయి. ఈవిధంగా రష్యాకు నైతికబలం ప్రపంచమంతా ఏర్పడింది.

ఈ నాటి వైఖరి

చైనాలోని కమ్యునిస్టులను ఒకనాడు జపానుతో కలిసి జాతీయప్రభుత్వం అణచింది. కాని నేడు చైనాలోని కమ్యునిస్టులు జాతీయప్రభుత్వంతో కలసి జపానును ప్రతిఘటించుచున్నారు. ఇంతటిమహోత్యాగం ప్రపంచ చరిత్రలో ఎక్కడా ఉండబోదు. ఈనిర్ణయానికి రావడానికి సోవియట్‌సలహాకూడ లేకపోలేదని మానమ్మకము. బయటపడి జపాన్‌మీద యుద్ధం ప్రకటించి ప్రపంచయుద్ధంలోకి రష్యా లాగడం తగదు. అది శాంతిని కోరుతున్నది. అందుకోసం, స్పైన్‌లో లాగా బాహాటంగా గాకపోయినా అంతో ఇంతో రష్యా సహాయంచేయక తప్పదు. మొన్నటి టోకియో వార్తలు నిన్నటి హాంకోవార్తలు కొంత ఆశ్చర్యం కలుగజేస్తూఉన్నాయి.

సోవియట్‌రాయబారి ఒలెర్స్కి హాంకో ప్రవేశించాడని 120 విమానాలు, 240 మంది పైలట్‌లు దిగారని జపానువార్తలు చెప్పుచున్నాయి. నిన్నటివార్తలు కూడా ముప్పదిమంది సోవియట్‌పైలట్లు హాంకోలో ఉన్నట్లు తెలియజేస్తున్నాయి. టోకియోవార్తలు కొంతవరకు అతిశయోక్తిఅయినా, రష్యా ఇతోధికసహాయానికి పూనుకున్నదన్నమాట.

జపాన్ ఘాతుకం

ఉత్తరచైనాను ఆక్రమణలోని జపానుఘాతుకం నాంకింగ్‌నగరంనుండి వచ్చిన వార్తలు విశదపఱచుచున్నాయి.

గాయపడ్డచైనావారిని కాల్చారు. చైనాఖైదీలను వరుసగాకట్టి కాల్చివేశారు. బైనట్‌లతో పొడిచారు. నగరంఅంతా దోయడమేకాదు. బలవంతంగా కూలీల చేత దోచినసామగ్రిని మోయించారు. ఇంతేగాదు గాయపడ్డవారిని చికిత్సచేసేనర్సులు వస్తువుల్నికూడ లాగివేశారు. పైగా సన్‌యట్‌సేను స్మారకచిహ్నం నాశనంచేసి చైనావారిపై మోపారు. జపాను చేసే ఈఘాతుకకృత్యాలకు మనం చేయగల్గినదేమున్నది.

ఒక్క సానుభూతి! నెహ్రూవిజ్ఞప్తిని మనసులోనుంచుకొని, బాధితులకు- పీడితులకు ధనసహాయం!! జపానువస్తువుల బహిష్కారం!!!

నవశక్తి

22—12—37 బుధవారం.

కాంగ్రెసు: కర్షకులు

రాజేంద్రబాబు రణదుందుభిని మ్రోగించినాడు. రైతుసంఘ నాయకులపై బీహారు రాష్ట్రంలో మూడు జిల్లా కాంగ్రెసు సంఘములు వేసిన ఆంక్షను బీహారురాష్ట్ర కాంగ్రెసు సంఘంవారు రాజేంద్రబాబు అధ్యక్షత క్రిందనే సమావేశమై ఆమోదించినారు. చాంపరాన్ శరన్ జిల్లా కాంగ్రెసు సంఘ కార్యవర్గములు బీహారురాష్ట్ర రైతుసంఘాధ్యక్షులగు స్వామీ సహజానంద సరస్వతిని తమ జిల్లాలలో ఉపన్యసించకూడదని ఆజ్ఞాపించినారు. మాంఘీర్ జిల్లా కాంగ్రెసు సంఘమువారు మరో ఆకు ఎక్కువ చదువుకొన్నవా రగుటచే కాబోలు అసలు తమ జిల్లాలో కిసాన్ సభవారి ప్రచారమే ఉండరాదని తీర్మానించియున్నారు. మామూలు పౌరసత్వ హక్కుల కింతకంటె హెచ్చు భంగ ముందునా? అని రాజేంద్రబాబుకు తంతి నంపితే ఆయన రాష్ట్ర కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గమువారిచే మూడు జిల్లా కాంగ్రెసు సంఘముల చర్యకు "భళా భళీ"యనిపించాడు. వేరొకచో ప్రచురింపబడిన రాష్ట్ర కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గమువారి తీర్మానమును రాష్ట్ర కిసాన్ సభవారి తీర్మానమును చూస్తే సంగతంతా బోధపడుతుంది. రాష్ట్ర కాంగ్రెసువారి తీర్మానములో కిసాన్ ప్రచారకుల గూర్చి దారుణములైన ఆరోపణలున్నవి. కిసాన్ సభా పక్షమున అనేకమంది రైతుసేవకులు బహిరంగ సభలలో చేయుచున్న ప్రచారము పరిస్థితులను మరింత క్లిష్టము చేయుచున్నదట! అందుచే రైతుసంఘములోని కాంగ్రెసు సభ్యులు తమ నడవడి చేతనేగాక తమ మౌనముద్రచేకూడ అట్టి రైతు ప్రచారమునకు ఆమోదమునొసంగిన వారగుదురు గాన వెంటనే కాంగ్రెసు సభ్యులును, కాంగ్రెసు పట్ల సానుభూతి కలవారును ప్రచారముతో సంబంధమును త్రెంచుకోవలెనట. అంతే కాదు. అహింసా సిద్ధాంతములను కూడ అతిక్రమిస్తూఉన్న యీదుష్ప్రచారమును ఎదుర్కొనవలెనట. ప్రచారమును చేయుచున్న కాంగ్రెసు వాదుల నొకకంట కనిపెట్టి ఒక కేడీలిస్టును తయారుచేసి యెప్పటికప్పుడు క్రింది కాంగ్రెసు సంఘములు పంపుచుండవలెనట. ఇది రాష్ట్ర కాంగ్రెసు కార్య వర్గమువారి తీర్మాన సారాంశము.

ఈ తీర్మానము పట్ల రాష్ట్ర కిసాన్‌సభవారు తీవ్ర అసమ్మతిని వెలిబుచ్చుచు యీక్రింది విషయాలను విశదీకరించారు. (1) మూడు జిల్లా కాంగ్రెసు కమిటీల తీర్మానములు కూడ కరాచీ కాంగ్రెసులోను, ఎన్నికల ప్రణాళికలోను అంగీకరించబడిన వాక్స్వాతంత్ర్య హక్కును భంగకరములు. అందుచే కాంగ్రెసులో కలతలకు కారణములుగా పరిణమిస్తాయి. ఒక్క యీ మూడు జిల్లాలలోనే కాదు, దేశమంతటా కూడాను. (2) మొదటనుండి రైతు సంఘము జాతీయ మహాసభయగు కాంగ్రెసును గౌరవిస్తూనే ఉంది. దాని ఆజ్ఞను శిరసావహిస్తూనే ఉంది. కాంగ్రెసు యొక్క కొన్ని విధానాలను మాత్రము స్నేహపూర్వకంగా విమర్శిస్తోంది. (3) రైతు ప్రచారకులకు గావించిన "దౌర్జన్యారోపణము" కేవలము మిథ్య యని నిరూపించింది. (4) భూమి రైతుల హస్తాలనుండి రాజుల జమీందారులు చేతులలోకి యీ రాష్ట్రంలో యిప్పు డతి త్వరితంగా పోతూఉండడం వల్ల యేర్పడిన ఆర్థిక సంక్షోభాన్ని యీవిధంగా చిత్రించడం చాలా అన్యాయము. (5) కాంగ్రెసు పార్లమెంటరీ కార్యక్రమం నిజంగా జయప్రదంగా కొనసాగాలంటే ప్రజాందోళన హెచ్చుగా ఉండాలి. దీనివల్ల కాంగ్రెసు మంత్రివర్గానికి కాంగ్రెసుకు బలమే కాని బలహీనం కాదు.

రెండు సంఘాల తీర్మానాలు చూస్తే మనోవైఖరిలో రెంటికి యెంత భేదం కలదో తెలిసిపోతుంది. బీహారు రాష్ట్రంలోని పరిస్థితులు బాగా అవగాహన చేసుకుంటేనేగాని యీ వివాదంలోని అంతర్యం బోధపడదు. ఇది పరస్పర విరుద్ధములైన రెండు రాజకీయ తత్త్వముల సంఘర్షణ యని మా యభిప్రాయము.

బీహారు కేవలం జమీందారీ రాష్ట్రం. రైతులు దుర్భర దాస్య దారిద్ర్యములచే క్రుంగి కృశించి పోయినారు. ఆమధ్య రాజేంద్రబాబు ఆధ్వర్యముక్రిందనే రాష్ట్రసంఘమువారు వేసిన ఉపసంఘ నివేదికలవల్ల రైతులు తమ బాలికలను అమ్ముకుంటేనే గాని జమీందారులకు కిస్తీలు కట్టలేకపోవుచున్నారని స్పష్టమైపోయినది. కాంగ్రెసు మంత్రివర్గమువల్ల తమ కష్టాలు కొంతవరకైన గట్టెక్కుతాయని ఆశించారు రైతులు. అందుకు బయలుదేరింది రైతుల ఆందోళన. మంత్రివర్గంవారు కూడ రైతు అభిమానంతో కొన్ని శాసనాలు చేయుంప సమకట్టినా తుదకు జమీందారుల ఆందోళనకు బెదరిపోయి రాజీచేసుకొన్నారు. ఈ రాజీ రైతులకు నష్టదాయకంగా పరిణమించుటచే రైతులలో అలజడి హెచ్చుపెరిగింది. "జమీందారీ విధానం నశించాలి" యను కేకలు రైతు లోకములో మిన్నుముట్టేయి. ఇదంతా 'దౌర్జన్యం' అని ఒక్క మాటతో కొట్టేశాడు బీహారు కాంగ్రెసు ప్రధాని. అందుచే మరింత అలజడి హెచ్చుయింది. జమీందారీ జబర్దస్తీని అణచివేయుటకు కాంగ్రెసు మంత్రివర్గం వారి కండమై నిల్చుటావశ్యకమని సామ్యవాదులు, రైతుల ఆందోళనను బలపరచుచున్నారు. అట్టి ఆందోళన దౌర్జన్య పూరితమని కాంగ్రెసు నాయకులు అపనిందలు వేయుచున్నారు.

అభిప్రాయ భేదము తీవ్రమైనప్పుడు ఒకరినొకరు ఆక్షేపించుకొనుటలోను స్నేహపూర్వకముగా విమర్శించుటలోను దోషమేమియు లేదు. అంతేకాని వాదాన్ని విడిచిపెట్టి యిదంతా "దౌర్జన్య ప్రచారము"ని ఆరోపణలోనికి దిగి దూషించుట మర్యాదకాదు. బీహారు రాష్ట్రంలోనే ఉదయించిన పరిస్థితులే కొంచెం మించుమించుగా అన్ని రాష్ట్రాలలోనూ రేపు రావచ్చును. పీడిత వర్గాలకు కాంగ్రెసు మంత్రివర్గ మాశాజ్యోతియై ప్రకాశించుచుండుటచే అన్ని రాష్ట్రములలోను చిరకాలమునుండి అజ్ఞానాంధకారమున మునిగియున్న వర్గాలలో అపూర్వ చైతన్యము గోచరించుచున్నది. ఆకలి మంటచే మలమల మాడుచున్న వర్గములన్నియు కడుపునకింత యన్నము దొరకుట కిదియే తరుణమని నమ్మి ఆశతో పరుగు లిడుచున్నాయి. గతసాలున ఫ్రాంసులో తీవ్ర వాదుల ప్రతినిధి యగు బ్లమ్ ప్రధాని మంత్రియైనప్పు డిట్లే అచ్చట కార్మిక వర్గములు సమ్మెలు సాగించి ఆందోళనను సాగించినవి. కాని బుద్ధిమంతుడగు బ్లమ్ ఏమాత్రము కంగారు పడలేదు. తన వెనుకనున్న అసంఖ్యాక జనముయొక్క బలం చూచుకొని ధైర్యంగా ముందుకు పోవుటచేతనే కొంత మేలైనను చేయగలిగినాడు. పీడిత వర్గములైన కార్మిక కర్షకుల ఆందోళన అనగానే మనమంత్రివర్గములకు కంగారు. ఇదంతా రైతు సంఘాలవారి తొందర, సామ్యవాదుల ఆర్భాటాలని అనుమాన భయములతో హడలి నిర్బంధ విధానానికి గడంగుచున్నారు. దానికి సాకే యీ 'దౌర్జన్యారోపణ'. అదే బాట్లీవాలా అరెస్టులోని అంతర్యం. అదే రాజేంద్రబాబుయొక్క ఆక్షేపణలోని అంతరార్థం. కార్మిక సేవకులపై కర్షక ప్రచారకులపై అస్త్ర ప్రయోగం చేయడాని కిప్పుడే అనుకూల వాతావరణాన్ని యేర్పాటు చేయుటకు పన్నాగములు పన్నబడుచున్నాయి. "మాస్కో బంగారము" ల్లమగోయని యొకవంక గుసగుసలు, "దౌర్జన్యం, దౌర్జన్యం" అని మరోవంక కేకలు, కాంగ్రెసు కమిటీల యెన్నికలలో రైతు సేవకులు, సామ్యవాదులు రాకుండ ప్రయత్నాలు రాజద్రోహ నిర్బంధాలు—యిదంతా తీవ్రవాదులను కాంగ్రెసునుండి వెడలగొట్టడానికి ఆడబడుచున్న విషాదనాటకానికి నాందీ ప్రస్తావన.

చాణక్య నీతిజ్ఞుడగు రాజగోపాలాచారిగారు బాట్లీవాలా అరెస్టుతో ప్రారంభిస్తే బెడిసి కొట్టడం వల్ల మంచి మర్యాదస్తుడని పేరు మోసిన రాజేంద్రబాబును నాందీప్రస్తావన చేయడానికి రప్పించారు. నాటకమెట్లు నడచునో చూద్దాం.

తీవ్రవాదులు మాత్రం మెలకువగా వుండాలి. ప్రజలంతకంటె మెలకువగా వుండాలి. కాంగ్రెసు మహాసంస్థ మలినం కాకుండా చూడవలసినది ప్రజలు. పీడితవర్గాలను లేవదీసేవాళ్లను దౌర్జన్య వాదులుగా చిత్రించే కుటిల రాజనీతి కాంగ్రెసులో తావులేకుండా చేయ వలసినదీ ప్రజలే.

వ్యాఖ్యలు

విద్యార్థి సమ్మెలు

గుంటూరు విద్యార్థులసమ్మె జోరుగా నడుస్తోంది. సమయాని కావూళ్ళోనే వుండిన వార్కేగార్ని (విద్యాశాఖమంత్రికి పార్లమెంటరీ కార్యదర్శి) విద్యార్థులు చూస్తే "శిక్షణలేని వాళ్ళపై నాకు సానుభూతి లేదని, పరీక్షలకు పంపకపోవడము (detention) అనే పద్ధతిని తొలగించాలని మీరు కోరడమంటే పరీక్షకు కూర్చున్న వాళ్ళందరికీ డిగ్రీ లివ్వాలన్నట్టున్నది" అన్నారు. తాము జోక్యం కలుగజేసుకోమని కూడా శలవిచ్చేరు. సమ్మెచేయడమంటే శిక్షణను పాడుచేయడమని వార్కేగారుచేసిన వ్యాఖ్యానంతో ఆధునికాందోళనా పద్ధతులు తెలిసిన వారెవ్వరు ఏకీభవించరు. ఇటీవల వారు కాకినాడలో సమ్మెచేయడమంటే దౌర్జన్యప్రేరేపణమని సిద్ధాంతీకరించారు. చిరకాలం బెంగుళూరు కాలేజీకి ప్రిన్సిపాలుగానుండి పూర్వాచార సాంప్రదాయాలలో పెరిగి కొత్తగా కాంగ్రెసులో చేరిన వార్కేగారిట్లు విపరీతంగా పల్కుట ఆశ్చర్యకరం గాదు. సమ్మె అనవసరం మనటం వేరు, శిక్షణకు వ్యతిరేకమని, దౌర్జన్యాని కనుకూలమని అనడం వేరు. దేశంలో అన్ని దిశల అన్ని వర్గాలలోను విజృంభిస్తూన్న, నవశక్తిని చూచి గాభరా పడుతున్నారు పూర్వాచార పరాయణులైన కాంగ్రెసు వాదులు. కాస్త తీవ్ర ప్రజాందోళన కనబడిందా అదంతా దౌర్జన్యం అంటూరు మడికట్టుకున్నామని మాట్లాడే పెద్దలు. సమ్మెలు దౌర్జన్యమయితే, శిక్షణకు భగ్నం చేసేవైతే గాంధీమహాత్ముని సహాయ నిరాకరణ మంతా దౌర్జన్యమే.

గుంటూరు విద్యార్థుల కోర్కెలు చాల మితంగా ఉన్నాయి. అసలు జీతాలే తెచ్చుకోలేని స్థితిలో విద్యార్థులమీద చీటికి మాటికి జరిమానా లేమిటి? రద్దుచేయాలన్నారు. ఆటపాటల కమిటీలో కాస్త తమ అభిప్రాయానికి తావుండాలన్నారు. విద్యార్థి సంఘాల నిర్మించుకొనే హక్కును గుర్తించాలన్నారు. పత్రికలు తెప్పించుకోవడంలో తమకు స్వాతంత్ర్యముండాలన్నారు. బైబులు పాఠాలపై నిర్బంధం తొలగించాలన్నారు. అసలు పరీక్ష ఉండగా చిల్లరపరీక్ష లెందుకు అన్నారు?

ఈహక్కులు సర్వసామాన్యమైనవి. ఈ సంగతి ప్రిన్సిపాలుగారు కూడా అంగీకరించినారు గాని సమ్మె చాలిస్తేనే గాని సానుభూతిచూపరనిఅన్నారు. ఎందుకో యీప్రతిష్ఠా పెనుభూతం? అధికారవర్గాల నన్నిటినీ వేధించుకు తినే పిశాచమే యిది. "24 గంటలలో విద్యార్థి సంఘాన్ని రద్దు చేస్తావా లేదా నిన్నేమి చేస్తానో చూడు" అని బెదరించిన ప్రిన్సిపాలులును "స్టూడెంట్సు వాయిస్" అనే విద్యార్థుల పత్రికను సైతము రీడింగు రూములకు రానివ్వని హోస్టలు వార్డన్లును కల ఈ రోజులలో గుంటూరు విద్యార్థులు ఈ ప్రాథమిక హక్కులకై ధైర్యంగా పోరాడి జయించినందుకు వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము.

గాంధీవాదుల ప్రత్యేకసంఘం

కేరళ రాష్ట్రంలో మిత్రులు యు. గోపాలమీనన్‌గారి గృహంలో గాంధీ వాదాన్ని సమర్థించే వారంతా సంఘంగా యేర్పడి పని చేయాలని కొందరు కాంగ్రెసు వాదులు తీర్మానించి తాత్కాలిక కమిటీని నియమించడం గమనీయార్హం. ఇంకా చాల వఱకు గాంధీవాదాన్నే శిరసు మోస్తూన్న కాంగ్రెసు మహాసభ వుండగా యీ ప్రత్యేక సంఘం యొక్క ఆవశ్యకత కేరళ రాష్ట్రంలో యేర్పడిందంటే సామ్యవాదం యొక్క తీవ్రగమనమే కారణం. అట్టి అవసరం యితర రాష్ట్రాలలో కూడా త్వరలోనే యేర్పడుతుం దనుకుంటాం. కాంగ్రెసులోనున్న అధిక సంఖ్యాకులకే బలమైన ప్రత్యేక సంఘంగా ఉండడం అవసరమని తోస్తే అల్పసంఖ్యాకులుగా వున్న సామ్యవాదులు ప్రత్యేక రాజకీయ కక్షిగా యేర్పడడంలో ఆశ్చర్య మేమిటి? ఈమాత్రం అర్థం చేసుకోలేకపోయాడు "అంతర్జాతీయకమ్యూనిస్టు" అయిన కామ్రేడ్ యం. యన్. రాయి. రైతు సంఘాలు, కార్మిక సంఘాలు అవసరం లేదని చెప్పేవాళ్లు కూడ కేరళ గాంధి వాదుల అనుభవాన్ని గమనించాలి. ఏవాద మయినా ముందుకు రావాలంటే దాన్ని ఆమోదించే నల్గురు కలిసి ప్రత్యేకసంఘంగా యేర్పడాలి. ఇది ప్రతిసామాన్యునికీ తెలియవలసిన విషయం.

ఆంధ్ర రాష్ట్రం

భాషాప్రయుక్తరాష్ట్రవిభజన సూత్రాన్ని ఎన్నడో కాంగ్రెసు అంగీకరించింది. ఇపుడు కాంగ్రెసు మంత్రివర్గం వచ్చింది. మొదట మంత్రులు ఏవో అనాలోచితముగా మాటలాడినా అఖిలభారతకాంగ్రెసు కలకత్తాలో ప్రత్యేక రాష్ట్రాల నేర్పరుచుటకు తగిన కృషి చేయాలని మంత్రి వర్గాలకుహెచ్చరిక గావించింది.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టుపార్టీ మహాసభ పాలకొల్లు సమావేశంలో ఆంధ్రుల విజ్ఞాన, వికాసాలకు, పరిపాలనా సౌకర్యానికి ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం అవసరమని యేకగ్రీవంగా తీర్మానించింది. కొందరికి సోషలిస్టులకు ప్రత్యేక రాష్ట్రమునెడ విముఖతయును అపోహయుండుటచే ఆ అనుమానము ఆధార రహితమని తెలుపుటకు యీసంగతి చెప్పవలసి వచ్చింది.

కొందరు స్వలాభాపరులగు సంకుచిత దృష్టి గలవారిచే, యీమధ్య రాయలసీమ ఉత్తర సర్కారులను విభేదములు కల్పించే ప్రయత్నాలు జరిగాయి. 15 వ తేదీ జరిగిన రాష్ట్ర కాంగ్రెసుసంఘం హిందుపూర్ సభలో అందరికీ అనుకూల్యమైన విధానము అంగీకరింపబడినందులకు మాకెంతయు సంతసము.

కావలి తాలూకా రైతుమహాసభ

18-12-37 తేదిని బోగవోల్లు ముసులో కామ్రేడ్ బలసాని వాసుదేవరావుగారి అధ్యక్షతను మధ్యాహ్నము 3 గం. లకు బహిరంగసభ జరుపబడెను. ఆహ్వానసంఘాధ్యక్షులు జమ్ము వెంకటకృష్ణయ్యగారు కావలితాలూకాలోని రైతులలోని యిబ్బందులను వివరించుచు యిన్నాళ్ళనుగా రైతులు ఎట్టి కృషి చేయవలసినది వివరించిరి. కామ్రేడ్ ఉచ్చులపల్లి సుందరయ్యగారు తమ ప్రారంభోపన్యాసములో సంఘములకును కాంగ్రెసుసంస్థకును గల దగ్గరసంబంధమును తెల్పుచు విమర్శలోపములకు హానిగల్గునని దురభిప్రాయపడ సంఘము లవసరము లేదని చెప్పి కొందరు కాంగ్రెసు విచిత్ర మితవాదులను నైభరిని విమర్శించిరి ఇటలీ, జర్మనీ, అమెరికా మొదలగు పెద్దపెద్దదేశములు స్వాతంత్ర్యమునుగల్గి యుండియు రైతులు కూలీలు, తమ దినదినకష్టములను పోగొట్టుకొనజాలకున్నారు. రైతులు, కూలీలు ఐకమత్యములేక ఏకొలది పెట్టుబడిదారుల చేతులలోని కీలుబొమ్మలుగానుండి అధికారము వారి కప్పచెప్పుటయే దీనికిమూలకారణము. కేవలము దేశము సంపూర్ణస్వాతంత్ర్యమును బడయుటచే కష్టపడి జీవించువారికష్టములు తొలగవు. కాన వీరే అనగా కార్మికకర్షకులే పరిపాలించునట్టి ప్రభుత్వమును స్థాపించుకొనుటకై కృషి చేయవలెను. అట్టికృషి సంఘములద్వారానే జరుగుటకు వీలగునని చెప్పిరి.

తర్వాత నెల్లూరు వెంకటరామానాయుడు గారు గంటన్నరసేపు సంఘనిర్మాణావసరమును గురించి సభనంతయు ఆహ్లాదపరచుచు గంభీరోపన్యాసము గావించి ప్రజలలో గొప్పకదలికను కలుగచేసినారు. అధ్యక్షులైన కామ్రేడ్ బలసాని వాసుదేవరావు సంఘముయొక్క శక్తిని, ప్రాముఖ్యతను వివరించిరి. రైతులు, కూలీలు సంఘములుగా నేర్పడి గట్టిఆందోళన చేసినగాని తమకు ఏలాటి హక్కులు చేకూరవని నొక్కివక్కాణించిరి.

తీర్మానాలు:

I ఋణపరిష్కార చట్టానికి అమోదాన్ని తెలుపుచూ, అది వ్యవసాయకూలీలకు కూడా వర్తించాలనీ, కోపరేటివ్, బ్యాంకు, గవర్నమెంటు అప్పులకు కూడ విల్లింగర్తించునటుల సవరణల సూచించుచూ తీర్మానించారు.

II ప్రభుత్వమువారు, ఉద్యోగుల, నిరంకుశత్వము లంచగొండి తనము అపుచేయుటకు తగు శ్రద్ధగైకొనవలెనని కోరుచు తీర్మానించబడెను.

III వ్యవసాయకూలీలకు సరియైన పాత్రిలతో కూలినిచ్చి వారితో సామరస్యము ఉండాలని రైతులకొరని కోరుచూ తీర్మానించబడెను.

IV రైతుపండించు ధాన్యములో శిస్తులు మినహాయించి సగభాగము ధాన్యమును పూర్తిగడ్డిని జప్తుచేయకుండా మినహాయించునట్లు ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించారు.

V కావలి తాలూకాలో ఎచ్చటగాని బంజరుభూములున్నను, ఎవరిస్వాధీనమందైనను భూములు పట్టాలులేకుండావున్నను వాటిని బీదజనులకు యిప్పించవలెనని ప్రభుత్వమును యీ సభవారు కోరుచున్నారు.

VI కొరవసర్వే నెంబరులో మాగాణిభూమిమిత్తు నష్టమై తిరుగ సాగుచేయునపుడు ఫసలీ జాస్తి ప్రక్రింద చార్జికట్టకూడదని గవర్నమెంటువారిని కోరుచున్నారు.

VII

(1) కోట రామచంద్రారెడ్డిగారు (అధ్యక్షుడు)

(2) అక్కరాజు వెంకటకృష్ణయ్య (కార్యదర్శి)

(3) పంకేరు కరదారెడ్డిగారు (సహాయకార్యదర్శి)

(4) యన్నాబత్తిన యలమందయ్య (సహాయకార్యదర్శి)

10 మందిసభ్యులుగల కార్యనిర్వాహక వర్గము ఎన్నుకోబడింది.

ఎ. వి. కృష్ణయ్య.

తాలూకారైతుసంఘ కార్యదర్శి.

గుంటూరు విద్యార్థుల సమ్మె

ఆంధ్ర క్రిస్టియన్ కాలేజివిద్యార్థులు, ప్రిన్సిపాల్ గారు వారికోర్కెలను సానుభూతితో విచారింతుమని వాగ్దానమిచ్చుటచే సమ్మె అపుచేయబడింది.

పరీక్షకు పంప నిరాకరించబడిన 15 మంది విద్యార్థులు పరీక్షకు పంపబడుదురనియు, సమ్మెగావించినందుల కెట్టిచర్య గైకొనబడదనియు తెలియుచున్నది.

లక్నో విద్యార్థుల సమ్మె

డి. ఎ. వి. హైస్కూలు విద్యార్థులు, యిద్దరు జూనియర్ విద్యార్థులను స్కూలునుండి వెడలగొట్టినందులకు సమ్మె ప్రారంభించారు. అధికారులు వారిని చేర్చుకొన నిరాకరించినమీదట విద్యార్థులందరు స్కూలుబయటకి వచ్చివేసారు.

రైతు ప్రదర్శనం

బీహారురాష్ట్ర ప్రధానమంత్రి శ్రీకృష్ణసిన్హాగారు శాసనసభలో ప్రశ్నకుజవాబిస్తూ పాట్నాలో జరుపబడిన రైతులప్రదర్శనములో కాంగ్రెసుపార్టీ కెట్టి సంబంధము లేదని ప్రకటించారు.

పాట్నా, గయా, మాంఘీరు జిల్లాలలో పరిస్థితులు విషమించుచున్నాయనీ ఉద్యోగులకు, శాంతికి భంగం కలుగకుండా తగుశ్రద్ధ తీసుకోవాలని హుకుంలు పంపబడినవని కూడా చెప్పారు.

మహిళా సంఘం

జిన్నూరు గ్రామంలో 17—12—37 తేదీన 20 సభ్యులతో ఒక మహిళాసంఘము స్థాపించబడింది. భూపతిరాజు వెంకమ్మగారు అధ్యక్షురాలుగను ఇటాకుల సూర్యకాంతమ్మగారు కార్యదర్శిగను యెన్నుకోబడ్డారు. కోనూరి సత్యవతీదేవి, ఉద్దంరాజు బంగారమ్మ, బి. అప్పలనరసమ్మ గారలు కార్యనిర్వాహక వర్గంగా యెన్నుకోబడినారు.

ఋణపరిష్కార చట్టానికి ఆమోదాన్ని, అల్లూరి సత్యనారాయణగారి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ తీర్మానించారు.

మహిళాసంఘాల అవశ్యకతను గురించి అధ్యక్షురాలు ఉపన్యసించారు.

స్వీకారం

విమర్శనార్థం మాకు యీపుస్తకాలు పంపారు.

1. నా రష్యాయాత్ర
2. రష్యా విప్లవం
3. సోవియట్ కమ్యూనిజం
4. ప్రొఫెసర్ 'స్ ఫాసిజం

రాబోవు సంచికలో రివ్యూ చేయుదుము. పుస్తకాలు రివ్యూకు పంపువారు 2 కాపీలు పంపగోరెదము. సం.

జిల్లా వ్యవసాయకూలీల సభ.

కష్టపడినను కడుపునకూడు, కట్టగుడ్డ, కాపురముండుటకు కొంప లేక బాధపడుచున్నవారు కూలీలు రైతులు, అందు అందరికన్న అధికముగ బాధపడుచున్న వారు వ్యవసాయపుకూలీలు. ప్రభుత్వం ఋణవిరామ, ఋణవిమోచన చట్టములలో 'వ్యవసాయదారు' నిర్వచనము చేస్తూ రేయింబవళ్ళు పొలములో బడి వ్యవసాయము చేయు, వారిని వదలివేసింది. ఇట్లు చేయుటచే కార్మికకర్షక సమ్మేళనకు భంగకరము. వ్యవసాయపుకూలీల కనీసపుకోర్కెల నీడేర్చుటకై ప్రభుత్వము యేమియు పూనుకొనినటుల కనుపించదు.

ఆందోళన చేయుటకై సంఘములుకూడ బహుతక్కువగనున్నవి. వెంటనే ప్రతిపల్లెలోను, తాలూకాలోను, జిల్లాలోను సంఘములు స్థాపించి ఎల్లరిని సభ్యులుగా చేర్చి విశేషముగ పాటుపడవలసిన అవశ్యకత ఎంతైనకలదు. అందుకుగాను రాజమండ్రిలో జిల్లా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ ఆఫీసులో (నవశక్తి కార్యాలయముకద్ద) ఈనెల 28 వ తేదీన ఉదయం 11 గం॥కు జరుగు సమావేశమునకు వ్యవసాయపుకూలీలు, వారి శ్రేయోభిలాషులు ఎల్లరు విచ్చేసి, పైవిషయముల చర్చించి తగుఏర్పాటు చేయగలము.

పందిరి మల్లిఖార్జనరావు.

తూ. గో. జిల్లాకాంగ్రెస్ సోషలిస్టుపార్టీ కార్యదర్శి.

జపాను వస్తువుల బహిష్కరించండి

కాంగ్రెస్ అధ్యక్షులు నెహ్రూగార్కి, రోమైన్ రోలెండ్, బెట్రాండ్ రసెల్ మొదలైనవారు యిలా వ్రాసారు. "మానవత్వం, నాగరికతా ప్రజాసామ్య రక్షణలకోసం ప్రపంచంలోని అన్ని దేశాలప్రజలు జపానువస్తువుల బహిష్కరించాలి. యుద్ధపరికరాల అమ్మ నిరాకరించాలి, చైనాకు చేతనైనసాయం చేయాలి"

జవాబుగా నెహ్రూగారు కాంగ్రెసు యిదివరకే జపానువస్తువుల బహిష్కరణతీర్మానాన్ని చేసిందని తెలియజేసారు. చైనాకు విరాళములను, వైద్యసహాయం పంపాలని భారతీయులనందరిని కోరుచు ప్రకటన గావించారు.

సోషలిష్టుల విజయము

బొంబాయిరాష్ట్రకాంగ్రెసుఎన్నికలు 20 వ తేదీన జరిగినవి. సోషలిష్టులు ఎం. ఆర్. మసానీ, అశోక మెహతా, హతీసింగు, వింటోగారు విజయ మొందారు. వారిమెన్ గార్కి అందరికంటెఎక్కువఓట్లువచ్చాయి.

సోషలిష్టు అరెస్టు

కాలికట్ సబ్ మేజస్ట్రేటు కేరళకాంగ్రెసు సోషలిష్టునాయకుడు, కేరళకాంగ్రెస్ వర్కింగుకమిటీమెంబరు అయిన పి. కృష్ణాపిళ్ళే గారిని 143, 153 శిక్షాసులక్రింద ఒక్కొకనెల కఠినశిక్ష విధించారు.

బట్టవ్యాపారస్థుల లైసెన్సు చట్టము

కామ్రేడ్ పి. సుందరయ్య

ఈచట్టమును కాంగ్రెసు మంత్రివర్గము ప్రవేశపెట్టింది. యుద్ధమునకు ఇచ్చిన రెండు లక్షల రూపాయలు, ఇతర రకముగ వచ్చిన లోటును, కొంతవరకు పూడ్చుటకు ఈ చట్ట ముద్దేశించబడినది. మిల్లుగుడ్డ, విదేశ వస్త్రములు అమ్మకొనే దుకాణదారులు, లైసెన్సుల మూలంగాకొంతడబ్బు ప్రభుత్వానికిసమర్పించుకొన్నా చేమగ్గములమీద వస్త్రముల నేయువారికి, సహాయము చేసినవారమగుదమని కాంగ్రెసు మంత్రివర్గము ఆశించినట్లున్నది. కాని చేమగ్గములమీద వస్త్రములు నేసి అమ్ముకొనువారు కూడ, లైసెన్సులు తీసికోవాలని చట్టము శాసిస్తూ ఉందని, ఈమధ్య గ్రామమునసబులకు జారీచేసిన సర్క్యులరును బట్టి తెలుస్తుంది.

చేమగ్గములమీద వస్త్రముల నేసి అమ్ముకొనే వారికి, ఉచితముగా లైసెన్సులు ఇస్తామని ప్రకటించారు, కాని "డిశెంబరు నెల 12వ తారీఖునకు అర్జీపెట్టుకొని ఇట్టి లైసెన్సులు తీసికొని యుండాలి లేనిచో వీరుకూడ, ఒక్కొక్కరు ఒక్కొక్క రూపాయ కట్టిననే లైసెన్సుపొందగలరు." ఈ సర్క్యులరును ఈ నెల 4 వ తారీఖున, కొవ్వూరు తాలూకా, (నెల్లూరుజిల్లా) ఆఫీసునుండి బయల్వెడలింది. గ్రామాలకు ఎప్పుడు చేరిందోగాని, దానిని గ్రామస్థులకు తెలియునట్లు పండోరా వేసింది. ,8, 9 వ తారీఖులలో, అనేక గ్రామాలలో 11 వ తారీఖున కూడ వేశారు. 12 వ తారీఖు ఆదివారము. ఈ పరిస్థితులలో, అనేక లక్షలమంది చేమగ్గముల బట్టలు అమ్ముకొనేవారు, లైసెన్సులను ఉచితముగా పొందలేక పోయారనడములో ఆశ్చర్యమేముంది?

అసలు, నెత్తిమీద వస్త్రముల మూటలు పెట్టుకొని అమ్మేవారిమీద లైసెన్సు లెందుకు వేయాలో అర్థము కాదు. కేవలము మిల్లుగుడ్డ, విదేశగుడ్డలు అమ్ముతున్నారనేనా? పన్ను వేసే పద్ధతి, ఒక వ్యక్తి కట్టుకొనే శక్తిననుసరించి యుండాలనా? లేక, అతను అవలంబించే వృత్తియొక్క మంచిచెడుగుల మీదనా? సమాజానికి హానికరమైన వృత్తి నవలంబిస్తున్నాడని తలచినచో ఆవృత్తినే నిషేధించాలి, గాని ఆవ్యక్తిని అవలంబించుటకు అవకాశమిస్తూ, ఆవృత్తిమీద ఏపూట కాపూటకు కావలసిన ఆహారాన్ని సంపాదించుకొనేవారిమీద పన్నువేయడ మనడములో ఏమాత్రము అర్థములేదు.

చేమగ్గములమీద వస్త్రముల నేయువారికి సహాయము చేయాలని, ఊరూర తిరిగి అమ్ముకొనే వారిమీద లైసెన్సుఫీజును వేయాలని వాదన తేవచ్చు. ఒకబీద వ్యక్తికి సాయముచేయడానికి మార్గము మరియొక బీదవ్యక్తికి నష్టము కలిగించడము ద్వారాకాదు. చేతిమగ్గపు పారిశ్రామికులకు సాయము చేయడానికి ఇతరపద్ధతులను వెదకాలి. అందులో పనిలేనివారికి, నూతనఫ్యాక్టరీలు కట్టించి పని చూపించాలి. మరి యేదైన వృత్తినేర్పి పనిచూపించాలి. అది చేయజాలకపోతే నిరుద్యోగ భృతిని ఏర్పాటు చేయాలి.

పోనీ, ఈ లైసెన్సులు ఉచితంగా చేమగ్గముల వారికిస్తున్నారు కదా వారికేమైన నష్టముందా అని అడుగవచ్చు. మనదేశములో తాలుకాఫీసులకు వెళ్ళి లైసెన్సులు తీసికోవాలంటే యెంత శ్రమో ఎంతమందికి దక్షిణలు సమర్పించుకోనిదే, కావలసిన అర్జీలు, తంతు పూర్తి కావో ప్రతివానికీ తెలిసిందే. ఈ వ్యయప్రయాసలను లోనై, లైసెన్సులను పొందినా, దురదృష్టవశాత్తు ఏరోజైనా మరచిపోతే ఆనాడు మన పోలీసులకు ఎంత నైవేద్యము, సమర్పించాలసి యుంటుందో వేరే చెప్ప నవసరము లేదు. కాంగ్రెసు ప్రభుత్వము రాగానే పోలీసులు అకస్మికముగా మారిపోయా రనడము, అనుకోవడము, వెర్రితనము.

ఈలాంటి పరిస్థితులలో క్రొత్తనిర్బంధాలు, చేమగ్గాలవారికి, చిన్నదుకాణదారులకు కల్గించడము ఎంతమాత్రము అర్థము లేదు. ఈ లైసెన్సుల పద్ధతిని వెంటనే రద్దు చేయాలి. ప్రభుత్వానికిడబ్బు కావాలసి యుంటె, విదేశవస్త్రాలు, మిల్లుగుడ్డల వర్తకుల లాభములపై పన్ను (Profit tax) వేయమనండి. పన్ను మూలంగా తమలోటును పూర్తిచేసుకోనమండి అంతే కాని బీదలకు, బీదదుకాణదారులకు, చేమగ్గాలవారికి కూడ నష్టము, యిబ్బంది కల్గించే ఇట్టి పన్నులు లైసెన్సులు ఉండరాదు. ఇది సోషలిస్టుపార్టీ తీర్మానాలలో కూడ ఉంది. ప్రతిసోషలిస్టు దీనికోసం, ప్రతిగ్రామాన ఆందోళన సాగించాలి.

ఈలోపల ఈ చట్టాన్ని పైవిధంగా సవరించేలోపల, చేమగ్గాలవారికి ఉచితంగా యివ్వవలసిన లైసెన్సులను తీసుకోడానికి కావలసిన కాలవ్యవధిని 1938 జనవరి 15వ తారీఖు వరకైనా ప్రభుత్వంపొడిగించాలి. ఈలైసెన్సులు సర్క్యులరు ప్రకారం 1938 మార్చి నెలాఖరు వరకు మాత్రమే పనికి వస్తాయి. తిరిగి లైసెన్సులు తీసుకోవాలసి యుంటుంది. అందుచే ఈలైసెన్సులేవచ్చే సంవత్సరానికికూడ పనికివస్తాయని ప్రభుత్వంప్రకటిస్తే మరింత బాగుంటుంది.

తాడంకి విద్యార్థుల దురవస్థ

ఈ స్కూలులో సుమారు 280 మంది విద్యార్థులు చదువుచుండిరి, అందులో నారవ ఫారమునందు 82 మంది విద్యార్థులుండిరి, ఈ సంవత్సరము పాఠశాల ప్రారంభించినది మొదలు ప్రధానోపాధ్యాయులు సగము నాలుగు మంది విద్యార్థులను పరీక్షకు పంపనని భయపెట్టుచున్నారు. విద్యార్థులకు పాఠశాల యందు ఎట్టి సౌకర్యములను కలిగించక విద్యార్థులను కడు నీచముగా చూచుచుండిరి. ఇది యిట్లుండగా తోటి పాఠశాలల బాలురతో పాటు యీ పాఠశాలలోని బాలుర సంఘము స్థాపించిరి. సంఘము నందిపుడు 151 మంది విద్యార్థులు చేరిరి. పాఠశాల నుపాధ్యాయవర్గము యీ సంఘమును నాశనము చేయవలెనని పట్టుదల కలిగి ప్రతి విద్యార్థిని పిలచి సంఘమునుండి తొలగెదవా లేక కష్టములపాలయ్యెదవా యని బెదరించుచున్నారు, ఇప్పటికి ఒక్క విద్యార్థియైనను వుపాధ్యాయవర్గ బెదరింపులకు లొంగక గట్టి పట్టుదలతో యుండిరి. నానాటికి సభ్యుల సంఖ్య హెచ్చున్నది గాని తగ్గుట లేదు. ఉపాధ్యాయులు పాఠశాలావరణలో సభలు జరుపకూడదని ఒత్తిడి కలుగ చేయుచున్నారు, సంఘము నాశనమగునేమోనని భయముతో సంఘ సభ్యులు జిల్లావిద్యార్థి సంఘసహాయమును కృష్ణా జిల్లా యువజన సంఘాధ్యక్షుల సహాయము కోరగా కృష్ణాజిల్లా యువజన సంఘాధ్యక్షుడగు కడియాల గోపాలరావుగారును, జిల్లా విద్యార్థి సంఘ కార్యదర్శి యగు కాట్రగడ్డ రా గోపాలరావుగారును యీ గ్రామమునకు వచ్చి విద్యార్థులకు ఉత్సాహ ధైర్యముల నెలకొల్పుచు సభలో నుపన్యసించిరి, ఈ దినము అనగా 17-12-1937 తేదీన మా విద్యార్థి సంఘము తరఫున ప్రధానోపాధ్యాయులతో యీ సంవత్సరము స్కూలుఫైనలు విద్యార్థుల నందరిని పరీక్షకు పంపుటకును విద్యార్థి సంఘమును వృద్ధిలోనికి తీసుకొనివచ్చుటకును ఆటవస్తులను సప్లైచేయుటకు, లైబ్రరీలోని పుస్తకములిచ్చుటకును భోజనములు దాచుకొనుటకును సైకిళ్ళను దాచుకొనుటకును ఒక పాకలో కొంత భాగము నిచ్చుటకును గోరిరి. ప్రధానోపాధ్యాయుడు యీ కోర్కెలను త్రోసిపెట్టున నిరాకరించిరి. తన యొక్క యనుమతి పొందక యీ సంఘము స్థాపించి నందుకు తన యాగ్రహము తెలిపిరి, విద్యార్థి సంఘమువారు శాంతముగా యిట్లు రాయబారవర్గమును పంపించి పరిస్థితులు చక్కబడునేమోనని యెదురు చూచుచుండగా హెడ్మాస్టరుగారు పైవిధముగా నిరాదరణ చూపుట వలన పరిస్థితులు విషమించుటకు వారే మార్గదర్శకులగుచున్నారు. స్కూలుఫైనలు విద్యార్థులను మొదట పరీక్షయిన లగాయతు హెడ్మాష్టరుగారు నిరంకుశత్వమునకు భయ్యపడి చదివినను ప్రయోజనము లేదని నిరుత్సాహముతో కొంతమంది విద్యార్థులు అర్ధసంవత్సర పరీక్షకు హాజరు కాలేదు. గత సంవత్సరము నారవ ఫారములో 29 మంది చదువుచుండగా 18 మందినిపంపిరి. అందులో 16 గురు ప్యాసయినందున "యిక్కడ బాగుగా ప్యాసగుచున్నారు. యితర హైస్కూలుల నుంచి యిచ్చటికి వచ్చి విపరీత ఫలము నొందిరి. యీ సంవత్సరము 82 మందికి 14 మందిని పరీక్షకు పంపమని" బెదర గొట్టుచున్నారు, వారట్లే నిశ్చయించుట విద్యార్థులకు ఘోరముగానున్నది. ఉపాధ్యాయులు సక్రమముగా విద్యను గరపుచున్నచో యింతమందిని పరీక్షకు పంపకుండుట యవసరముగా నుండదు. ఈ మధ్య డి. యి. ఒ. గారు కూడ నారవ ఫారములోని విద్యార్థులను డిటైను చేయకూడదని రిమార్కు చేసి యున్నారు. పరిస్థితు లిట్లున్నను యీ సంఘము తరఫున ప్రధానోపాధ్యాయులు దగ్గరకు రాయబారము వెళ్ళినపుడు ప్రధానోపాధ్యాయుడు పరీక్షకు పంపకుండుట 40 సంవత్సరములనుండి యాచారముగా నున్నదని చెప్పుచు బలపరచుకొనచూచుట హాస్యాస్పదము ప్రధానోపాధ్యాయుడు యిప్పటికైనను యభిప్రాయమును మార్చుకొని విద్యార్థులసంఘమునకు కావలసిన సౌకర్యములను కలిగించకున్న పరిస్థితులు చాల విషమించునని మనవిచేయవలసినందుకు విచారించుచున్నాము.

ఇట్లు

హైస్కూల్విద్యార్థిసంఘము

తాడంకి (కృష్ణా)

17—12—37

★ నాయకులు తమ విధానంలో తప్పులెపుడు గుర్తింపుతారు? ★ ప్రజాయుద్యమంయెడ తమ దృక్పథం ఎప్పుడుమార్చుకొంటారు? ★

కాంగ్రెసువారు మంత్రి పదవులు పుచ్చుకొనక ముందు రాజకీయాలకు తరువాత రాజకీయాలకు ఎంతో భేదం గోచరించుచూంది. ఇదివరకు కాంగ్రెసు వాదులు, సోషలిస్టులు, కమ్యూనిస్టులు అంతా స్వాతంత్ర్యం కొరకు బ్రిటిషుసామ్రాజ్యానికి, యిచటి అధికార వర్గానికి వ్యతిరేకంగా పోరాటం సాగించుతుండేవారు. సంపూర్ణస్వాతంత్ర్య సంపాదనకు వేర్వేరు విశిష్టమైన మార్గాలు సూచించినా, వారంతా బ్రిటన్ లాభంకోసం "లా అండ్ ఆర్డరు" పై నిర్మింపబడిన ఇండియా ప్రభుత్వానికి, వారి నిర్బంధ శాసనాలకు వ్యతిరేకంగా ప్రచారం సాగించేవారు. అప్పుడప్పుడు బయల్దేరు ప్రజాఉద్యమాలకు సానుభూతి కాంగ్రెసు నాయకులంతా మాటల్లోనైనా కనబరచేవారు. పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా కార్మికులు, జీతాలహెచ్చుకొరకు, తక్కువగంటల పనికొరకునూ, జమీందారులకు వ్యతిరేకంగా రైతులు పన్నుల తగ్గింపుకూ సమ్మెలు సాగించినపుడు, కాంగ్రెసునాయకులు సహకారం చేయకపోయినా ప్రత్యక్షంగా ఎదిరించేవారు కారు. మధ్యగా త్రిశంకు స్వర్గాన్ని నిర్మించుకొని 'మీరంతా సమానులే' అని తప్పుకొనేవారు:

ఇక నేడో?

పరిస్థితులు మారాయి. కాంగ్రెసు ఏడు రాష్ట్రాలలో మంత్రిపదవులు స్వీకరించినది. జానిసరాజ్యాంగ విధానాన్ని భగ్నం చేస్తానన్న తీర్మానం మినిట్ బుక్కులో అటులేవున్నా కాంగ్రెసు మితవాదనాయకుల ప్రవర్తన, మాటలపోకడ, ప్రభుత్వం అధికారం తమదేనను పంథాలో పడింది. ఆశపడ్డారు. ఇదివరకునుండి దుర్భరస్థితిలో వున్నవారు పైకి తల లెత్తి తమ కష్టాలను ఎదుర్కొనే మార్గా లవలంబించు తున్నారు.

కార్మికులలో.

దేశమంతటా కార్మికులు తమ స్థితి బాగుచేసికోడానికి, జీతాల హెచ్చింపుకు తక్కువగంటల పనికొరకు తమ ఏకైకసాధనమగు సమ్మెలు సాగించుతున్నారు. ఆర్థిక దుస్థితిరోజుల్లో, లాభాలు సన్నగిలాయని యజమానులు జీతాలుతగ్గించారు. నేడు దుస్థితి పోయి యజమానుల లాభాలు హెచ్చాయి. వస్తువుల ధరలు హెచ్చి కార్మికుని జీవితపుఖర్చు పెరిగింది. కాని యజమాని కూలి హెచ్చించుటకు ఒప్పుకోడు. అట్టియెడ కార్మికుడు చేయగలిగింది యేముంది సమ్మెగాక?

కాన్పూర్ చంద్రిం

దానిఫలితమే అహమ్మదాబాద్, షోలాపూర్, బొంబాయి, కలకత్తా, కోయంబత్తూరు, మద్రాసు, కాన్పూరులలో సర్వవ్యాపకమైన సమ్మెలు. ఈసమ్మెల నెదుర్కొనుటకు ప్రభుత్వం పూర్వం బయటి ఆందోళనాపరులే సమ్మెలకు కారణమంటూ యజమానుల పక్షానికి పోలీసుబందోబస్తు, 144 సెక్షను వగైరాతో సాయపడేది. ఇపుడు కాంగ్రెసుమంత్రులు అదే మార్గం అవలంబించుతున్నారు. కమ్యూనిస్టుల ప్రోత్సాహంవల్ల, తమకు కష్టాలు కల్పించడానికి సమ్మెలు సాగించ బడుతున్నాయంటున్నారు. ఇదెక్కడివిచిత్రం! ఈ బ్రిటిషు ప్రభుత్వ భద్రతకొరకు ఏర్పడిన యీ శాసనాలపై వారికంత మోజెందుకు? నూతన రాజ్యాంగ విధానాన్ని భగ్నం కావించుటకుకాదా, తాము పదవులు స్వీకరించినా, యితర కాంగ్రెసు వాదులు, ప్రజాసామాన్యంలో పని చేసినా?

కాబట్టి కాంగ్రెసు నాయకులు మంత్రులు ఎవరి ప్రోత్సాహంవల్లనో సమ్మెలువచ్చాయనే యీ వితండవాదన మానాలి. తాము కార్మికుల హక్కులను త్వరలో నూతన శాసనాల ద్వారా కాపాడాలి. బయటి ప్రజాందోళనకు సంతోషించాలి మెచ్చుకొనాలి. ఎందువల్లనంటే నేటివరకు కాంగ్రెసు బలపడింది ప్రజాందోళన, ప్రజాభిమానం వల్లనే.

కాని మితవాద కాంగ్రెసునాయకులు ప్రత్యక్షంగా యజమానుల అభిమానించుచున్నారు. కార్మికసంఘాలకు వ్యతిరేకంగా కీలుబొమ్మసంఘాలను బలపరుస్తున్నారు. అహమ్మదాబాద్ సమ్మెలో, షోలాపూర్ సమ్మెలో, కేరళ, మధుర సమ్మెలలో ప్రభుత్వ సహాయం కాంగ్రెసుఅధికారంలో (కాదు పదవుల్లో) వుండగనే యజమానులకు దొరికింది. ప్రత్యక్షమైన చర్యల ద్వారా నాయకులు పెట్టుబడిదారీ వర్గానికి సహాయపడుతూ రాజీమనుసరించు విధానం ద్వారా సంపూర్ణస్వాతంత్ర్యానికి దారి చూపక మన రాజకీయాలను అఘాతంలోకి తీసుకుపోతున్నారు.

రైతుఉద్యమం.

ఎవరలనూ కాంగ్రెస్ మితవాద నాయకుల ప్రవర్తన విచిత్రంగానే వుంది. మంత్రులు కాంగ్రెసువారే,

★ రాజకీయ రంగములో ఇది విషమ ఘట్టమా? ★

కారం తమదేనను పంథాలో పడింది. బ్రిటిషు పతాకమిచట దిగ్విజయంగా ఎగురుతూనే ఉంది; అధికారమంతా గవర్నర్లు, వైస్రాయిల చేతుల్లోనే వుంది. వారి కనుసైగలమెలగే, జాతీయాదాయంలో సగభాగం దిగమింగుతున్న సైన్యం, బ్రిటిషుసామ్రాజ్యపు అధికారాన్ని కాపాడటానికి వుండనేవుంది. కాని విషాదమేమిటంటే పదవులు రాజ్యాంగ విధానాన్ని భగ్నం చేయుటకే పుచ్చుకొందామని చెప్పిన పెద్దలు నిజపరిస్థితుల గుర్తించుట మానివేశారు.

ప్రభుత్వశాసనాలను, నిర్బంధశాసనాలను సైతం అమలు జరుపుట తమవిధి అనుకొంటున్నారు. పైగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యంపై ఉపయోగించుట కొరకు ప్రచారం సాగించేవారిని 'లా అండ్ ఆర్డరు' రక్షణకోసం' ఏ 'లా' బ్రిటిషుసామ్రాజ్య భద్రతకోసం ఏర్పడిందో దాని రక్షణ తమవిధి అనుకొంటున్నారు. పైగా ప్రభుత్వం యేదీ వైర్జన్యప్రబోధం సహించజాలదని సాకు. అవును: అధికారంలో వున్న వారంతా యిలాగేఎదుర్కొంటారు ప్రతిపక్షలను. కానిమనవారు బ్రిటిషు అధికారాన్నే తమదనుకోడం భ్రమకాదా?

ప్రజలలో

జమీందారులు, సామ్రాజ్యవాదుల స్నేహితులకు వ్యతిరేకంగా ఎంతో ఆశతో, ప్రజాసామాన్యమంతా కాంగ్రెసువిజయం తమకష్టాలను దూరం చేస్తుందని ఎవరైనా తిండిమాని ఉపవాసం వుండమంటే వుంటారా? కార్మికునికి సమ్మె అనగా కడుపు మాడ్చుకొని వుండుటకాదా? మరిసమ్మె చేసారంటే జీవితం ఎంతో దుర్భరమైతేనే గాని చేయరు.

అయితే కాంగ్రెసు మితవాద నాయకులు యీ సత్యం గుర్తించుట లేదు. వారికి ప్రతిచిన్నవిషయంలోనూ కమ్యూనిస్టులు, ఎర్రరంగు ప్రత్యక్షమౌతూంది. సోషలిస్టుల ప్రోత్సాహమే సమ్మెలకు కారణమంటున్నారు. ఈసమ్మెలు, ప్రజాందోళన కాంగ్రెసు బలాన్ని క్షీణింపజేస్తున్నాయి, అంటున్నారు. 144వ సెక్షన్లు ప్రయోగించుతున్నారు. వర్గద్వేషాన్ని పురికొల్పారంటూ కార్మికనాయకులను 153 సెక్షనుక్రింద అరెస్టులు సాగించుతున్నారు. పికెటింగు చేసినవారిని అరెస్టుచేస్తున్నారు. ఇదంతా 'సత్యం అహింస' లో నమ్మకం లేనివారి దుర్బోధలవల్ల వస్తున్నదని, తాము నోరు మూసుకొని కూర్చోమన్నటుల కూర్చోక కార్మికుల రైతుల మధ్య పని చేయుచున్న వారి నెత్తిపై దుమ్మెత్తి పోస్తున్నారు.

తమతోపాటు స్వాతంత్ర్యం కొరకు పోరాడు వారిని తాము కోరినటుల స్తబ్దులుగా పార్లమెంటరీ కార్యక్రమంతో సంతృప్తిపడి కూర్చోలేదని, వారిపై యీ ఆరోపణలు వేయుట ఎవరిచేతులలో పనిముట్టుగా తా ముపయోగపడుచున్నారో, అవసరం లేకపోయినా, సమయం గాకపోయినా సత్యం అహింసలపై ప్రగల్భాలు పల్కే వీరు ఒకసారైనా ఆలోచించారా?

గాని రైతుఉద్యమంలో పనిచేసే కాంగ్రెసువారిపై సి. ఐ. డి. నిఘా హెచ్చింది. తాము ఎన్నికల ప్రణాళికను అమలుజరుపు ప్రయత్నాలు మందగించాయి. జమీందారులు వర్తీవ్యాపారులు రైతులకు, కాంగ్రెసు మంత్రులు చేయనెంచిన కించిత్ మేలుకు నష్టమౌ శాసనాలకు వ్యతిరేకంగా బ్రహ్మాండమైన ఆందోళన ప్రారంభించారు. కాని మన మంత్రులు, రైతులు తమ పన్నుల తగ్గు కొరకు, జమీందారీ నిర్బంధాలు పోవాలని, సాగుచేయు హక్కు రైతుదేనని ఆందోళన సాగిస్తూవుంటే, తమ జయానికి ఎలెక్షన్లలో ఎంతో తోడు పడిన రైతుసంఘాలను యీసడించుచున్నారు.

ఈసమస్య బీహారులో భీషణరూపం దాల్చే సూచనలు కాన్పించుచున్నాయి. అఖిల భారత కిసాన్ సంఘకార్యదర్శి స్వామి సహజానంద్‌ను తమజిల్లాకు రావద్దని జిల్లాకాంగ్రెస్ కమిటీలే తీర్మానించాయి. రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగు కమిటీ కాంగ్రెస్‌వాదులు రైతు సంఘములతో నెట్టి సంబంధం పెట్టుకోరాదని హుకుం చేసింది: కారణం? అహింసకు విరుద్ధంగా ప్రచారం జరుగుతోందట! ఈ చిలుకపల్కులు వినియోగం ఎంత హెచ్చుగా ఉపయోగించుతున్నారో వారు ఈ "సత్యం, అహింసలకు" అంతదూర మౌతున్నారని ఋజువౌతుంది కొంచం పరిశీలించితే....

(తరువాయి 13 వ పేజీ)

★ కాంగ్రెస్ కిసాన్ సంఘర్షణ ★

బీహార్‌రాష్ట్ర కాంగ్రెసు సంఘము

బీహారులోని, చాంపరాన్, మాంఘీర్, శరన్ జిల్లాకాంగ్రెస్ కమిటీలు, కాంగ్రెసువారు కిసాన్ సంఘాలలో పాల్గొనరాదంటూ తీర్మానించారు. ఈ తీర్మానాలను చర్చించి బీహార్ రాష్ట్రకాంగ్రెసు కార్య నిర్వాహక వర్గం రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సమావేశమై ఈ క్రింది తీర్మానానికి వచ్చింది:—

"వారి జిల్లాలు, రాష్ట్ర పరిస్థితులను మనసులో నుంచుకొని, చాంపరాన్, మాంఘీర్, శరన్ జిల్లా కాంగ్రెస్ కమిటీలు కొన్నితీర్మానాలు చేశారు. అట్టి తీర్మానాలు చేయుటానికి ఆకమిటీలకు అధికారం వుంది. వారి చర్యలలో ఈ రాష్ట్ర కార్య నిర్వాహక వర్గం కలుగజేసుకొనుట సమంజసం కాదని తలచుతున్నది.

ఈరాష్ట్రంలో ప్రచారం చేసే పద్ధతుల వల్ల ఒక విషపూరిత వాతావరణం ఏర్పడుతున్నది. కాంగ్రెస్ యొక్క మూల సిద్ధాంతమైన 'అహింస' పైననే దాడులు సాగినవి. రాష్ట్రంలోని కొన్ని భాగాలలో దేశానికే చాల ముప్పు కల్గించడానికి అవకాశం ఉన్న వాతావరణం పెంపొందుతున్నది. కాబట్టి అట్టి ఉద్యమాలనుండి దూరంగా ఉండవలసినదని కాంగ్రెస్ సేవకుల నందరినీ, కిసాన్ సంఘంలో సానుభూతి గల్గిన కాంగ్రెసువారి నందరినీ ఆజ్ఞాపించుట అవసరమూ, న్యాయమూ అని ఈ కమిటీ తలచు తున్నది. కాంగ్రెస్ ఆశయం ప్రకారం, వాటిలో కలసిపోయిన వారితో పోరాడటం కూడ తగినదని తలంచుతున్నది.

కిసాన్ సంఘంలో చాలమంది అట్టి ప్రచారంలో నిమగ్నులయారనీ, కిసాన్ సంఘాలక్రింద ఏర్పడిన సభలలో అట్టి ఉపన్యాసములు చేయబడినవనీ, అందుచేత దినదినమూ పరిస్థితి మరింత చెడిపోవుచున్నదను ఋజువుచేయుటానికి కావలసినంత సాక్ష్యం, వీటివలన కాంగ్రెస్ కృషికి భంగం కల్గుతున్నది. అందుచేత కిసాన్ సంఘాలలో తీవ్రంగా పాల్గొనడమే గాక, నామమాత్ర సంబంధం వుండటం కూడ అక్రమమైనదని తలంచుతూ, జిల్లా కాంగ్రెస్ కమిటీలు కిసాన్ సంఘముల ప్రచార వ్యవహారాలను ఒకకంటితో కనిపెట్టుచూ రాష్ట్ర కాంగ్రెసుకు ఎప్పటికప్పుడు తెలియపఱచాలని ఈ కమిటీ కోరుచున్నది.

బీహార్ రాష్ట్ర రైతు సంఘము

రాష్ట్రీయ కిసాన్ సంఘము జదునందనశర్మగారి అధ్యక్షతను గయలో సమావేశమయింది. రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగు కమిటీ సభ్యుడగు గంగాశరణ సింహాగారు కాంగ్రెసు తీర్మానాన్ని గురించి నిరసనగ కాంగ్రెసు వర్కింగు కమిటీనుండి రాజీనామా యిచ్చినటుల తెలియ జేసారు.

ఈక్రింది తీర్మానాలు చేయబడినాయి.

కాంగ్రెసు మహాసభచే అంగీకరించబడిన ప్రత్యేక స్వతంత్రంగల కార్మిక కర్షక సంఘాలను సమర్థించాలనే మూల సూత్రానికే విరుద్ధమనియూ కిసాను సంఘ సేవకులపై దౌర్జన్యం ఆరోపించినందులకు విరసన తెలుపుచూ వ్యవసాయదారుల భూమి వారిచేజారిపోతూవుండుటనే, విషయస్థితి ఏర్పడుతూందనియూ తీర్మానించిరి.

వాక్స్వాతంత్ర్యము సభా స్వాతంత్ర్యము కాంగ్రెసు మహాసభ ప్రధాన సూత్రములై వుండ తద్విరుద్ధంగా చాంపరాన్ జిల్లా కాంగ్రెసు కమిటీ రాష్ట్ర కిసాన్ సంఘాధ్యక్షుడు కాంగ్రెసు వర్కింగు సభ్యుడు స్వామి సహజానందుగారిని జిల్లాకు రాకూడదని నిషేధించుటను నిరసించూ తీర్మానించింది. మాంఘీరు జిల్లా కాంగ్రెసు తీర్మానమును రద్దు చేయాలనియూ లేనిచో కాంగ్రెసులో క్లిష్ట పరిస్థితి ఏర్పడుననియు, మాంఘీరు జిల్లా లేక రాష్ట్రములో ఆగక అఖిల భారత సమస్య అగుననియూ తీర్మానించిరి. రైతు సంఘములు యిదివరకు అన్ని ఎన్నికలలోను కాంగ్రెసుకు తోడ్పడినవనియు, రైతు సంఘాల ఆందోళన, కాంగ్రెసు ప్రభుత్వానికి చిక్కులు కల్పించుటకు గాక కాంగ్రెసును ప్రతిఘటించుచున్న జమీందారులకు వ్యతిరేకంగా కాంగ్రెసుకు బలము కూర్చుటకేననియు తీర్మానించిరి. ఆఖరున రాష్ట్ర కాంగ్రెసు సంఘము పరిస్థితుల గంభీరతను గమనించి త్వరపడకుండవలెనని కోరుచూ తీర్మానించారు.

అణచివేయబడిన ప్రజాసామాన్యం కార్మిక కర్షకులు తమ జీవితాని కత్యవసరమైన కనీసపు కోరికలకొరకు ఆందోళన, పోరాటం సాగించుతూంటే వారికి చేయూత నిచ్చుట స్వాతంత్ర్యం కోరేవారందరి విధి. ఎందువల్లననగా ప్రజాసామాన్యమే కాంగ్రెసు బలము: ప్రజాందోళన కాంగ్రెసుకు జీవగర్ర. కార్మిక, కర్షకులంతా పోరాటంలోకి వస్తేనే స్వరాజ్యం వస్తుంది.

కాని మితవాద నాయకులు పార్లమెంటరీ కార్యక్రమంతో తృప్తి పడి ప్రజా ఉద్యమాల సంబంధం త్రెంచుకొంటున్నారు. ప్రజలలో కలసిపోయి, కార్మిక కర్షకోద్యమాలలోవున్నవారిపై యేవో అర్థంలేని అనుమానాలు మోపి తాము సామ్రాజ్యవాదుల కుపయోగపడుచున్నారు. నేడు మన రాజకీయాలు దారితీయుచున్న విషమావస్థ యిది.

మితవాద నాయకులు, తాము చేయుచున్న తప్పులు యిపుడైనా గ్రహించినారా? మనంగ్రహించుకుంటాం. లేనిచో ఋూలంపటలోపడి నాయకులు ప్రజలు విశ్వాసాన్ని గోల్పోతారు. స్వాతంత్ర్యోద్యమం, వీరు, వారు, అంతా కోరే స్వరాజ్య ఉద్యమం వెనుకాడుతుంది. చీనాలో జంగ్‌కేషేక్ కమ్యూనిష్టులపై కక్షబూని అందరి విధిఅయిన దేశస్వాతంత్ర్యాన్ని మరచి ఎటుల చీనా విషాదచరిత్రకు కారకుడయ్యాడో స్మృతి పథంలో వుంచుకొందాం. అట్టి తప్పు మరల భారత దేశంలో జరుగకుండనటుల చూచుట, మితవాదుల, అతివాదుల, సోషలిష్టుల అందరివిధి అని మనవిచేయుచున్నాను.

ఋణ పరిష్కార చట్టం

ఆంధ్ర దేశమం దంతటా విరివిగా సభలు జరిగాయి. బిల్లునకు ఆమోదం తెలుపుచూ అనేక సవరణలు సూచిస్తు బిల్లును విశాల మొనరించాలని తీర్మానాలు చేస్తున్నారు.

అటు ఋణదాతలు కూడా ప్రతికూల ప్రచారం మొదలెట్టారు. చిత్తూరుసభలో గల్లంతు చేశారని వార్త. మచిలీపట్నం ఒకడుగు ముందు వేస్తూంది. హరితాళం చేసారని వార్త. జమీందారులు వారిపత్రికలు ఆగ్బాటాలు చేస్తున్నాయి. బిల్లుకు వ్యతిరేకంగా రాయబారం కూడా వెళ్లారు ప్రధానివద్దకు.

న్యాయవాదులు తమఫీజు కేమి లోటువస్తుందోఅని న్యాయంకోసం గాక కేసులకొరకు తహతహ లాడుచునార్సు.

అయితే విశాల రైతాంగమంతా తమ పైపున వుంది. రైతుసంఘాలు సూచించే సవరణలతో సహా, బిల్లుతో ముందుకు సాగాలి మంత్రులు.

భూమిశిస్తు కమిషన్లు.

1. రీసెటిల్మెంటులో 1914 సం॥ తరువాత హెచ్చింపబడిన శిస్తుల తగ్గింపు ... 57 లక్షలు.

2. గోదావరి కృష్ణా, గుంటూరు జిల్లాలలో నీటి తీరువా తగ్గింపు ...4 లక్షలు.

3. కొన్ని జిల్లాలలో మాగాణి భూమికి నీటి తీరువాలో రూపాయికి రేడ తగ్గింపు ...14 లక్షలు.

మొత్తం రు 75 లక్షలు.

ఈ తగ్గింపులు 1347 ఫసలీ అనగా 1938 సంవత్సరంలో చెల్లింప వలసిన శిస్తులకు మాత్రమే వర్తించును.

మద్రాసు ప్రభుత్వం బడ్జెటులో భూమిశిస్తు కమిషన్లకై మినహాయించిన 75 లక్షల రూపాయలను ఈ క్రిందివిధంగా పంపకము చేసినటుల ప్రకటించారు.

జిల్లాలవారీ విభజన.

1. మెట్ట, మాగాణి, తోట భూములపై 1914 సం॥ తరువాయి రీసెటిల్మెంటులో హెచ్చింపబడిన భూమి శిస్తుమాత్రం యీ క్రింది జిల్లాలలో రద్దుచేయబడును. (1) చికాకోల్, ఇచ్ఛాపురం తాలూకాలు మినహాయించి తక్కిన విశాఖపట్నం జిల్లా అంతయు (2) తూర్పు గోదావరి జిల్లా (3) పశ్చిమ గోదావరి జిల్లా (4) కృష్ణా జిల్లా (5) బళ్ళారి జిల్లా (6) కదిరి తాలూకా మినహాయించి అనంతపూర్ జిల్లా (7) చిత్తూరుజిల్లాలో చిత్తూరు, పాల్మనేర్, చంద్రగిరి తాలూకాలకునూ (8) ఉత్తర ఆర్కాటు జిల్లాలో వాందివాష్ తిరువన్నమలై చెంగం తాలూకాలకునూ, పోలూరు తాలూకాలో 155 గ్రామాలు, తిరువత్తూరు తాలూకాలు 2 గ్రామాలకునూ (9) దక్షిణ ఆర్కాటు జిల్లాకును (10) సేలం జిల్లా కొండగ్రామాలు దక్షిణ తాలూకాలకునూ 11 కరూర్ తాలూకా మినహాయించి తిరుచునాపల్లి జిల్లాకునూ (12) తంజావూరు జిల్లాకునూ (13) మధుర జిల్లాకునూ (14) తిన్నెవల్లీ జిల్లాలో అంబసముద్రం తాలూకాకునూ (15) నీలగిరి జిల్లా గూడలూరు తాలూకాకునూ (16) మలబారు జిల్లా (17) దక్షిణ కనరా జిల్లాకునూ వర్తించును. ఈరెమిషను మొత్తం 57 లక్షలు రూపాయ లగును.

2. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి కృష్ణా గుంటూరు జిల్లాలలో మాగాణి ప్రాంతాలకు మొదటి పంటకు నీటితీరువా రు 6-4-0 నుండి రు 5-12-0 కు తాత్కాలికంగా తగ్గించబడును. దాళవాపంటకు ఆ గేపంతున తగ్గించ బడును. ఈ మొత్తం రు 4 లక్షలగును.

3. రాష్ట్రంలో తక్కిన ప్రాంతాల మాగాణి భూములపై భూమిశిస్తులో రూపాయకు రెండు అణాల వంతున తగ్గించ బడును. ఈ మొత్తం రూ 14 లక్షలగును.

ఈ తగ్గింపులు యీ ఫసలీకి మాత్రమే వర్తించునని ప్రభుత్వంవారు స్పష్టంగా ప్రకటించారు.

(3 వ పేజీ తరువాయి)

తీసుకొంటూ మరునాటి సాయంత్రానికి కాతేరుమీదుగా రాజమంద్రికి వెస్తడీరేగింపు ఉత్సవంతో చేరుకున్నారు. 10 వేలమంది గ్రామప్రజలు అరెస్టు అయిన అగ్గురు నాయకులను వెంబడింప డాక్టరుగారు ఉత్సవానికి నాయకులై మార్గంలో ప్రజలిచ్చు హారతులను, పూలమాలలను, అందుకుంటూ వస్తూంటె ఆదృశ్యాన్ని చూచితీరాలి. రాజమంద్రి పురవీధులలోకి ఉత్సవం చేరేసరికి ఉత్సాహం మిన్నుముట్టింది. పురస్త్రీలు పుష్పవర్షాన్ని కురిపించారు. "కన్నుల వైకుంఠం"లా ఉంది దృశ్యం. పాలుచౌకులో సభఅయిన తరువాత దేశభక్తుల్ని అన్నప్రకారం "అగ్గివారి" గారి కప్పగించివేశేరు. మరునాడు సుబ్రహ్మణ్యంగారికి 108 వ సెక్షనుక్రింద నోటీసు. ఒక సం॥రం కఠినవరకం. "ఈ సీతానగరం నుండి రాజమంద్రికి నడిపించిన ఉత్సవం" మహాత్ముడు దక్షిణాఫ్రికాలో సాగించిన కాలినడకయాత్రను జ్ఞప్తికి తెస్తోంది. ఇవిగో "నాహృదయ పూర్వకాభి వందనములని" దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారు సుబ్రహ్మణ్యంగారికి అభినంపేరు.

ఆశ్రమ స్థాపన

1922 డిశెంబరులో విడుదలఅయినారు. రాజకీయ వాతావరణం చాల మందంగా ఉంది. సహాయనిరాకరణం కౌన్సిలు ప్రవేశంగా పరిణమించింది. ఈయనకిది సుతరాంగిట్టదు. "గ్రామాలకి మరలుడు" (Back to the villages) అను గాంధివాక్యం నాయకులకు అక్షరాలలోనే ఉందికాని ఆచరణలో లేదు. గ్రామజనసేవయందే సర్వస్వమును వినియోగించాలనే పట్టుదల హెచ్చింది. అనేకమంది కాంగ్రెసుప్రచారకులు కూడ ఆకలిచిచ్చుచే మలమలమాడిపోతున్నారు. అన్నంపెట్టి సేవచేయించుకునే సత్తాగల నాయకులు లేకపోయేరు. ఆశ్రమం పెట్టాలనుసంకల్పానికి మంచిఅదను దొరికింది. 1924 జూలై నెలకే యీసంకల్పం స్థిరమైంది. అంతకుముందు రెండేండ్లపైనుండి "కాంగ్రెస్" పత్రిక రాజమంద్రిలో యీ వ్యాసకర్తచే స్థాపింపబడి సంపాదకుడుగా నున్న అతనిని, ద్వితీయసంపాదకునిగూడ 124 ఎ. సెక్షనుక్రింద చెరకంపించి పేరుమోసియున్నది. తృతీయ సంపాదకునిగా డాక్టరు సుబ్రహ్మణ్యంగారినే పొందుభాగ్యం కూడ పత్రికకు లభించింది. వారిహస్తాలనుండి తిరిగి యీవ్యాసకర్త సంపాదకత్వాన్ని స్వీకరించడంకూడ జరిగింది.

1924 డిశెంబరు 1 వ తేదీని సీతానగరమునకు శివారులగు లంక ఊరునంటిపెట్టియున్న 10 ఎకరాల విశాలభూమియందు ఆశ్రమమునకు శంకుస్థాపన జరిగింది. "గౌతమీ సత్యాగ్రహాశ్రమము" అని పేరిడినారు. 1925 వ ఫిబ్రవరిలో గృహప్రవేశ మహోత్సవము జరిగింది. ఆ సెప్టెంబరు నెలకు అన్నిశాఖలతోను ఆశ్రమం శోభాయమానంగా విరాజిల్లుతోంది. ధర్మవైద్యశాల, "కాంగ్రెస్" పత్రిక, ముద్రణాలయము, దేశబంధు పుస్తక భాండాగారము, ఖద్దరుశాల, హిందీప్రచారము, హరిజనసేవ, కాంగ్రెస్ ప్రచారము-యివి ఆశ్రమవాసులు చేయు ప్రజాహిత కార్యములు.

గాంధి ప్రశంస

1929 మే నెలలో మహాత్మగాంధి ఆంధ్రదేశంలో సంచారం చేసినప్పుడు రెండురోజులు ఆశ్రమంలో మకాం వేశాడు. ఆంధ్రదేశ ప్రచారకుల సభను ఆశ్రమంలోనే యేర్పాటు చేయమన్నాడు. మహాత్ముడు సబర్మతీ చేరగానే "ఒకగొప్ప సంస్థ" (A great institution) అను శీర్షికక్రింద ఆశ్రమాన్ని గూర్చి తన "యంగిండియా" పత్రికలో వ్రాశాడు.

1930 లో జైలు ప్రవేశము

1930 వ సం॥ న ఉప్పుసత్యాగ్రహ సమరమునకు శాంతిసైనికులను తయారుచేయుటకు ఆశ్రమము ఆంధ్రదేశానికంతకు కేంద్రమయ్యెను. తూర్పుగోదావరి శాంతిసైనిక మహాప్రస్థాన మిచ్చట నుండియే బయలుదేరెను. జిల్లాఅంతట శ్రీ సుబ్రహ్మణ్యంగారు అఖండప్రబోధము గావించి 108 వ సెక్షనుక్రింద ఒక సం॥రం సాంబమూర్తి ప్రభృతులతో పాటు విడి ఖైదు ననుభవించిరి.

లాఠీ ఛార్జి

1932 సం॥ము జనవరి 4 వ తేదీని తిరిగి సత్యాగ్రహము ప్రారంభమయ్యెను. నాడే సాంబమూర్తిగారిని కాంగ్రెసు వాలంటీర్లను కాకినాడలో తీవ్రమగు లాఠీఛార్జికి గురిచేసిరి. సాంబమూర్తిగారికి రెండేళ్లు శిక్షకూడవేసిరి. మండలనాయకత్వము సుబ్రహ్మణ్యంగారిపై పడెను.

తూర్పు గోదావరి జిల్లా అంటే ముస్తఫాలీగారి ముష్కరలాఠీ రాజ్యానికి కేంద్రం. వారి దండానికి పెద్ద, చిన్న తారతమ్యంలేదు. నరనారీభేదమైనాలేదు. తూర్పుగోదావరిజిల్లాలో పోలీసులాఠీకి సాంబమూర్తి వంటి నాయకుడు, కామేశ్వరమ్మవంటి నారీమణి కూడ తలయొగ్గవలసిందే. మండల నాయకత్వాన్నే డాక్టరుగారు వరించాలని నిశ్చయమైంది. ఆశ్రమదళానికి నన్ను నాయకుడుగా నిల్పి వారు అమలాపురం వెళ్ళిపోయేరు. జనవరి 18వ తేదీని ఆశ్రమాన్ని అధికారులు ముట్టడించారు. నూరుమంది సాయుధ పోలీసులతో ముస్తఫాలీగారు, జిల్లాపోలీసు సూపరింటెండెంటు వచ్చి ఆశ్రమవాసుల మయిన మమ్ము అరెస్టుచేసి ఆశ్రమాన్ని అందున్న ఆస్తిని స్వాధీన పరచుకున్నారు. ఆశ్రమవాసులను లాఠీచార్జి చేశారు.

మా కేసు జనవరి 26 వ తేదీని జరుగుతూంటె మమ్ము చూడడాని కొచ్చారు డాక్టరుగారు. మమ్మల్ని చూడడం పడలేదు. కాని ముస్తఫాలీగారికి మాత్రం డాక్టరుగారిమీద కసితీర్చుకొనే అవకాశం లభించింది. ఆనాడు స్వాతంత్ర్యోత్సవ దినం. ఆడవాళ్ళుముగ్గురు నా భార్యతోసహా, ఆజ్ఞోల్లంఘనచేసి అప్పుడే అరెస్టయినారు. మాకేసునిమిత్తం కోర్టుహాలులో కూర్చునియున్న ముస్తఫాలీగారికి ఆడవారిశాసన ధిక్కారము ఆగ్రహం కల్గించింది "ఎవరైయుంటారా యీ ఆడవార్ని పంపింది" అని గాబోలు ఆయన ఆలోచనలో నిమగ్నుడై పోయాడు. ఆయన ముఖం రక్తవర్ణమయింది. రోషకషాయిత నేత్రుడై పోయాడు. ఇంతలో వార్తవచ్చింది. డాక్టరు సుబ్రహ్మణ్యం, నాళం భీమరాజుగార్లరాక నిష్క్రమణముల గూర్చి, కోర్టుకు వచ్చి మా కేసు వాయిదా పడిందని విని పై యిరువురు విశ్రాంతికొరకై భీమరాజుగారి యింటికి వెళ్ళిపోయారు. ముస్తఫాలీగారు కాలరుద్రుడై హుంకరిస్తూ వెళ్ళేడు కోర్టునుండి. "ఏ మేక దొరికిందిరా యిప్పుడీపులికి" అని అనుకున్నాం. మమ్మల్ని సబుజెయిళ్ళకు పోలీసులారీలో తీసుకుపోయారు. అరగంటలో తెలిసింది జరిగిన అఘాయిత్యం. రాజమంద్రి బజారు రక్తమయం అయిపోయింది. సుబ్రహ్మణ్యం, భీమరాజుగార్లను చితకగొట్టేశారు. ఎడమవైపున ఎముక విరిగింది డాక్టరుకు. వీపు అట్టు అయిపోయింది భీమరాజుకు. స్వాతంత్ర్యోత్సవదినం యింత రమ్యంగా రాజమంద్రిలో రక్తప్రవాహంలో రంయ్యిమని నడిచిపోయింది. షాపులు భీతాహులై పోయేరు. తలుపులు బిడాయించుకొని లోపల గోలపెట్టేరు ప్రజలు. మూడునెలలు ఆస్పత్రిలో అమితబాధ అనుభవించిన పిమ్మట అబద్ధపుకేసు రాజమంద్రి జాయింటు మేజిస్ట్రేటు కోర్టులో దాఖలయింది. కేసు ఆమూలాగ్రంగా విచారించి జాయింటు మేజిస్ట్రేటు బాలకృష్ణయ్యరుగారు అఖండమైన ప్రజ్ఞతో తీర్పు వ్రాశారు. కేసునట్టి "అబద్ధాలపుట్ట" అని తీర్పువ్రాసి సుబ్రహ్మణ్యం, భీమరాజుగార్లను విడుదల చేశారు. అయితే అమలాపురంలో ఇంకోకేసు డాక్టరుగారిమీద పెట్టి ఆరునెలలు శిక్షవేయించారు. కడలూరులో శిక్ష అనుభవించి డాక్టరుగారు విడుదలయినారు.

హరిజనాశ్రమం

బయటికి రాగానే పరిస్థితులేమియు బాగులేవు. ఆశ్రమం పోలీసులచేతులలో ఉంది. నిలవడానికి నీడలేదు. పనిచేయుటకు కేంద్రంలేదు. అధికార దౌర్జన్యానికి ప్రజలు హడలెత్తిపోవుటచే అదివరకొస్తూన్న సహాయం రావడంలేదు. శాసనోల్లంఘనం మందగించింది. మహాత్ముడు ఉపవాసదీక్షవల్ల హరిజన సమస్యపై అఖిలభారత దృష్టిని మరల్చినాడు. సుబ్రహ్మణ్యంగా రంమలీనమై శీతానగరంలోనే హరిజనాశ్రమాన్ని స్థాపించి హరిజన బాలబాలికలకు అన్నవస్త్రాలు, ఉచితవిద్య ప్రసాదించినారు.

ఆశ్రమము తిరిగి అప్పగింపబడుట

సత్యాగ్రహం ఆగిపోగానే ఆశ్రమాన్ని గవర్నమెంటువారు స్వాధీనం చేశారు.

దేశంలో ఆర్థికసంక్షోభమువల్ల ఆశ్రమము దరిద్రాన్ని ఎక్కువగా ఎదుర్కొనవలసి వచ్చింది. దరిద్రంతోపాటు రోగంకూడా ప్రవేశించింది. డాక్టరుకు క్షయఅన్నారు. ఆరుమాసాలు బళ్ళారిలో ఉండి వచ్చారు. కాస్తనయమయింది. తిరిగి పని ప్రారంభించేరు. భార్యకు క్షయప్రవేశించింది. కొన్నిమాసాలలో అదికూడ నయమైంది. ముస్తఫాలీపై తెచ్చిన మాననష్టపు కేసులో 750 రూపాయలు పరిహారం కూడ జిల్లాజడ్జీగారు యిప్పించారు. కాకినాడలో జరిగిన ఆంధ్రరాష్ట్ర మహాజనసభాహ్వాన సంఘాధ్యక్షపీఠమునుండి 1936 ఫిబ్రవరిలో వారొనర్చిన సింహగర్జనం విన్నవారు యింతత్వరలో యీయన కవసానం ప్రాప్తింపనున్నదని అనుకోలేదు. అంత ఆరోగ్యంగా కనపడ్డారు.

అవసానము

తిరిగి ప్రవేశించింది క్షయపిశాచము 1936 వ జూనులో మదనపల్లి శానిటోరియంకు పంపినారు. గుణం కన్పించలేదు. గుంటూరుకు మార్చేరు. డాక్టరు ఆమంచర్ల శేషాచలపతిరావుగారు అమూల్యమగు సేవచేసినారు. కాని లాభం లేకపోయింది. రాజమంద్రి శానిటోరియంకు డిసెంబరు మొదటి వారంలో వచ్చేశారు. 23వ తేదీని ఆయన అమరత్వం పొందేరు. "దేశీయులే తమ ఆశ్రమాన్ని కుటుంబాన్ని కాపాడవలెనని ఆఖరు కోరికతో అసువులు విడిచేరు."

(2వ పేజీ తరువాయి)

వాళ్లు నన్ను పక్కలలో బిగుసుకున్నాయి. ఫర్వాలేదు. ఆరాత్రి దేవుడిని ప్రార్థించుకుంటానే నిద్రపోయాను. నేను...కుక్క...జాతి.... నన్నూ ఆ జాతిలో జమ.

* * * *

అదిగో, అందమైన కాళ్లు. ఎంత చక్కగా ఉన్నాయి. సన్నగా ముద్దుగా ఉన్నాయి. కుక్క తెల్లకుక్క—నాజాతి. నేనెందుకు కాపలించుకోరాదు? ఎవరు ఏమన్నా—ఏమిచేసినా, నాజాతిని కావలించు కోడానికి హక్కుంది నేను పారిపోలేదు. కాళ్లు పట్టుకొన్నాను. కావలించుకొన్నాను. నేనే పరవశం చెంది మరచి పోయాను. తిట్లు, దెబ్బలదెబ్బలు, కర్రె పోట్లు వందలకొలది నామీదపడ్డాయి. కాని ఆకుక్క ఎంత అందంగా ఉంది. ఆసన్నని తెల్లని కాళ్లు.... నాకు స్మృతి వచ్చేసరికి ఆచీకటిగుయ్యో పడి ఉన్నాను. నా అవయవాలు కదలడం లేదు. బాధ! ఒళ్ళంతా నొప్పి!! రక్తం కారుతుంది. ఊపిరి సరిగ్గా ఆడడం లేదు. దేవుడు-తండ్రి-న్యాయమూర్తి—దయామూర్తి చీకటిగుయ్యో మురుగులో పడి కొట్టుకొంటున్నాను. నోరు లేదు వాయి లేదు. చెయ్యి లేదు. చూపు లేదు. వినడానికి హృదయం లేదు మొద్దు! రాతిబండ!! కొయ్య బొమ్మ-జీవంలేని ఉత్త విగ్రహం!!! ఇది ఆ దేవుణ్ణి ప్రార్థించను-ఏడ్వను. ఊపిరి ఆడటంలేదు. బాధ.... మంట ... దాహం....

—

సోషలిజాన్ని గూర్చి

తెలుసుకోవాలంటే 'విశ్వసాహిత్యమాల'

పుస్తకాలు చదవండి.

సోషలిజం ఎందుకు?	1—0—0
నా రష్యాయాత్ర	0—8—0
సోవియటు కమ్యూనిజం	0—6—0
రష్యావిప్లవం. 1905	0—6—0

వివరాలకు వ్రాయండి. తెలుగులో ఏరాజకీయ గ్రంథం కావలసినా....

విశ్వసాహిత్యమాల

ముంగండ (via) అంబాజీపేట,

తూ. గో. జిల్లా.

—:జమీన్ రైతు:—

—వారపత్రిక—

సంపాదకులు:—నెల్లూరువెంకట్రామా నాయుడుగారు.

జమీందారీరైతుల కష్టనిష్టూరాలు చెప్పుకొనే పత్రిక ఇదిఒకటే-

విడిప్రతిక అర్ధణా—

జమీన్‌రైతు—నెల్లూరు

★ నవశక్తి. ★

నాతతో పత్రికా ప్రపంచంలో ఒక 'నవశక్తి' ఉదయించింది. విమర్శనాత్మకమైన వ్యాసాలకు—నిష్పక్షపాతాభిప్రాయాలకు—సోషలిష్టు దృక్పథానికి నవశక్తి చదవాలి.

సంవత్సరానికి....	రు 2—0—0
విడిప్రతి....	అణా

ఏజంట్లులేనిచోట్ల ఏజంట్లుకావాలి. సరసమైన కమీషన్ ఇస్తాం.

—•వివరాలకు•—

మేనేజర్. నవశక్తి—రాజమండ్రి

ఆంధ్రదేశ యువతీయువకులు అర్ధశాస్త్రజ్ఞులుగా, రాజకీయవేత్తలుగా, స్వాతంత్ర్యవీరులుగా, తయారు కావాలంటే, దేశదాస్యమును తొలగ త్రోయాలంటే,

అతివాద గ్రంథమండలి

పుస్తకాలు చదవండి, సభ్యులుగా చేరండి. చవకలో- గ్రంథాలు- కరపత్రాలు ప్రకటిస్తాము.

వివరాలకు:—

మన్నవ గద కామేశ్వరరావు

అతివాద గ్రంథమండలి.

గుంటూరు.

పత్రికా ప్రపంచమున ఒకకళ

రాజకీయ సాంఘిక విషయములతో యెప్పుడూ ముందుకే దారితీసి వేస్తూవుండటమే లక్షణము

వారపత్రిక ★ ప్రజాబంధు ★వారపత్రిక

కథలు, కబుర్లు, నిష్పక్షపాతాభిప్రాయములు ప్రపంచ రాజకీయములు.

సినిమా వార్తలు! ప్రత్యేక వ్యాసములు!!

వ్యంగ్య చిత్రాలు! వార్తా చిత్రాలు!!

24 పేజీల సంచిక 1కి ఒక అణా

సంవత్సర చందా 3 రూపాయిలు

—: మాదిరి ప్రతికి వ్రాయండి :—

అండర్‌సన్ వీధి.

ప్రజాబంధు జి. టి. మద్రాస్.

వ్యాసకర్తలకు మనవి.

(1) వ్యాసములు, పద్యములు, పాటలు, కథలు కృతజ్ఞతతో స్వీకరించెదము. ప్రచురణ యోగ్యము లయినవి మాత్రమే ప్రకటింపబడును.

(1) సిరాతో పేజీకి ఒకవైపున మాత్రమే వ్రాయవలెను.

(3) అక్షరాలు విడిగాను, స్పష్టముగాను ఉండవలెను.

(4) ప్రచురింప బడని వ్యాసములు అణా బిళ్ళ పంపబడినగాని తిరుగ పంపబడవు.

(5) వ్యాసాలు బుక్కు పోస్టులో పంపువారు, పోస్టుబిళ్ళలను అతికించునపుడు కవరును మూసివేయరాదు. ఏ మాత్రము మూసివేయబడినను పోస్టలు అధికారులు రెట్టింపు చార్జిని గైకొనుచున్నారు. కాన వ్యాసకర్తలు మెలకువతో నుండవలెను.

సంపాదకుడు.



మా ఛాయాపత్రికలు చేతులు పుస్తకములు మొదలగువాని చిత్రించుటకు కావలసిన లైను బ్లాకులు హాఫ్‌టోను బ్లాకులు చేయుటకు ఎక్స్‌ప్రెస్ యంత్రముల సహాయముతో చేసి యిచ్చెదము. ఆంధ్ర దేశములో ఆంధ్రులచే బ్లాకులు చేయు సంస్థ మాయది యొక్కటే మాత్రమే. ఆంధ్రులందరు ఆదరించ ప్రార్థితులు.

వివరముల ధరలకు నేడే వ్రాయండి.

కుమార్ అండ్ కంపెనీ,

ఫొటో ఆర్టిస్టుసు లైన్ అండ్ హాఫ్‌టోన్

బ్లాక్ మేకర్స్ తెనాలి.

● వాహిని ●

సచిత్ర వారపత్రిక

సంపాదకులు:— న్యాపతి నారాయణమూర్తిగారు.

వాహిని చదివితే ★

భావస్రవంతిలో మునిగి తేలుతారు— నగ్నదృశ్యాలు చూస్తారు— రాష్ట్రీయరాజ్యాంగం పరిశీలించుతారు. రైతు- కూలీసమస్యల పరిష్కరిస్తారు.

విడిప్రతి అణా

23 స్ట్రింగర్ వీధి, మద్రాస్.

కొక్కోకము

స్త్రీపురుష రహస్యములు 64 చిత్రపటములతో 230 పేజీలుగల పెద్దపుస్తకము, ధర రూ. 1-0-0 పోస్టు ఖర్చులు అ. 5. ఇందులో స్త్రీపురుష శృంగార రహస్యములు, సౌభాగ్యగృహ మర్మములు గలవు.

ముద్దుల మర్మములు

పదకొండింటి ముచ్చటలు, రతి సంబంధమైన అనేక మర్మవిషయము లిందు గలవు. 8 పటములతో 148 పేజీలుగల పెద్దపుస్తకము. ధర రూ. 0-8-0. పోస్టు ఖర్చులు 5 అణాలు. కొక్కోకము ముద్దులమర్మములు ఓదఫా రెండుకొనిన పోస్టుఖర్చులు ఇనాం.రు. 1-12-0 మాత్రము.

చేతిపనుల వర్తకరహస్యబోధిని

సబ్బులు, సెంటులు, పరిమళ తైలములు, బాణసంచా, అత్తరు, పన్నీరు, పిప్పరమెంటు, మందులు మొదలగునవి సులభముగా తయారుచేయు పద్ధతులు 400 గల 200 పేజీలుగల పెద్దపుస్తకము. ధర 1 రూపాయి. పోస్టు ఖర్చులు 5 అణాలు.

మహారాజ పుస్తకశాల,

అరుణాచల మొదలివీధి, 18. జీటు మద్రాసు.

Printed by V. Suryanarayana Sastry at Srinivasa Press
and Edited and Published by M. Annapurniah } Rajahmundry.

END OF VOLUME